

జడ్పీ అధికారుల అత్యుత్సాహం?
- గ్రామీణ నీటి సరఫరా విభాగంలో రూ.36 కోట్ల బిల్లులు క్లియర్ చేసేందుకు యత్నం

సహకార సంఘాల పర్సన్ ఇన్‌చార్జులు 70 శాతం రాజీనామా

-4వ పేజీలో

చేతులెత్తేసిన హౌసింగ్ కాంట్రాక్టర్లు

జగనన్న కాలనీల్లో నిలిచిన పనులు




సబ్బవరం మండలం పైడివాడ అగ్రహారంలో జగనన్న కాలనీ

- ఎన్నికల షెడ్యూల్ విడుదలైనప్పటి నుంచే పనులకు దూరం
- ఆ ప్రక్రియ పూర్తయినా పునఃప్రారంభించని వైనం
- ప్రధాన కాంట్రాక్టర్లంతా వైసీపీకి చెందినవారే
- ప్రభుత్వం మారడంతో బిల్లులు రావనే వెనుకంజ
- విధానపరమైన నిర్ణయం తీసుకునేంత వరకూ జాప్యం తప్పదంటున్న అధికారులు

విశాఖపట్నం, జూన్ 10 (ఆంధ్రజ్యోతి): విశాఖ నగర శివారుల్లో గల జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణాలు నిలిచిపోయాయి. ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైనప్పటి నుంచి కాంట్రాక్టర్లు పనులు ఆపివేయడంతో కూలీలు సొంతూళ్లకు వెళ్లిపోయారు. ఎన్నికలు ముగిసిన తరువాత కూడా పనులు ప్రారంభం కాలేదు. రాష్ట్రంలో వైసీపీ ఓటమి పాలైన నేపథ్యంలో జగనన్న కాలనీల్లో అనధికారికంగా పనులు చేస్తున్న కాంట్రాక్టర్లు పనులు చేపట్టేందుకు వెనకడుగు వేస్తున్నట్టు చెబుతున్నారు. వేలాది ఇళ్ల నిర్మాణం పనులు తీసుకున్న కాంట్రాక్టర్లంతా వైసీపీకి చెందినవారు కావడమే అందుకు కారణం. నెల్లూరు జిల్లా వైసీపీ మాజీ ఎమ్మెల్యేకు చెందిన జేఎస్ఆర్ గ్రూపునకు 40 వేల ఇళ్లు, అనంతపురం జిల్లా రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాశ్‌రెడ్డికి చెందిన రాక్‌ట్రీ ఇన్‌ఫ్రాకు 20 వేలు, ఇంకా వైసీపీ సానుభూతిపరులైన చిన్న కాంట్రాక్టర్లు, స్థానికంగా ఉండే కొందరు నిర్మాణదారులకు మరికొన్ని ఇళ్ల నిర్మించే బాధ్యతను అనధికారికంగా వైసీపీ ప్రభుత్వం అప్పగించింది. ఇళ్ల నిర్మాణంలో మూడో ఆప్షన్ ఇచ్చిన లబ్ధిదారుడు, బ్యాంకు, పనులు తీసుకున్న కాంట్రాక్టర్ మధ్య త్రైపాక్షిక ఒప్పందం జరిగింది. ఈ వ్యవహారంలో ప్రభుత్వానికి ఎటువంటి పాత్ర లేకపోయినా...అధికారం ఉంది కదా అని అస్మదీయులైన నిర్మాణ సంస్థలకు ఇళ్ల బాధ్యతలు అప్పగించింది. ఈ విధంగా నగర శివారుల్లో 73 లేఅవుట్‌లలో 1,09,216 ఇళ్ల నిర్మాణం చేపట్టారు. వీటిని కేంద్ర ప్రభుత్వం పీఎం ఆవాస్ యోజన పథకం కింద మంజూరుచేసింది. ప్రాజెక్టు విలువ సుమారు రూ.2,000 కోట్లుగా అంచనా వేశారు. ఒక్కొక్క ఇంటికి రూ.1.8 లక్షలు కేంద్రం మంజూరుచేయగా, మహిళా లబ్ధిదారులు డ్వాక్రా రుణం కింద రూ.35 వేలు బ్యాంకు నుంచి తీసుకుని తమ వాటాగా ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం సిమెంట్, ఇసుక, ఇనుము సరఫరా చేసింది. సుమారు రెండేళ్ల క్రితం ప్రారంభించిన ఇళ్ల నిర్మాణాలు ... మిగతా 4వ పేజీలో

ఏడుచోట్ల ఎల్ఈడీ స్క్రీన్లు



- చంద్రబాబునాయుడు ప్రమాణ స్వీకారోత్సవం వీక్షించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు
- నియోజకవర్గానికొకటి...

విశాఖపట్నం, జూన్ 10 (ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని వీక్షించేందుకు జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజక వర్గాల్లో ఎల్ఈడీ స్క్రీన్లు ఏర్పాటు చేస్తున్నట్టు కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున తెలిపారు. కృష్ణా జిల్లా గన్నవరం సమీపంలోని కేసరపల్లి వద్ద బుధవారం ఉదయం 10 గంటలకు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఆ కార్యక్రమాన్ని తిలకించేందుకు ఎల్ఈడీలు ఏర్పాటుచేస్తున్నామన్నారు. భీమిలి నియోజకవర్గ పరిధిలో పీఎం పాలెం సీతారామస్వామి దేవాలయం సమీపాన గల జీవీఎంసీ కమ్యూనిటీ హాలులో స్క్రీన్ ఏర్పాటుచేస్తున్నట్టు కలెక్టర్ ఒక ప్రకటించారు. అలాగే విశాఖ తూర్పు నియోజకవర్గంలో వీఎంఆర్‌డీఏ చిల్డ్రన్ ఏరీనా, దక్షిణ నియోజకవర్గ పరిధిలో 31వ వార్డు డ్వాక్రా బజార్‌లోని జీవీఎంసీ భవనంలో, ఉత్తర నియోజకవర్గ పరిధిలోని అక్కయ్యపాలెం షాదీఖానాలో, పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని కంచరపాలెం కాయిత పైడియ్య కళ్యాణ మండపంలో, పెందుర్తి నియోజకవర్గ పరిధిలోని వేపగుంట కమ్యూనిటీ హాలులో, గాజువాక చైతన్యనగర్‌లో స్క్రీన్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. కార్యక్రమం నిర్వహణకు నియోజకవర్గాల వారీగా నోడల్ అధికారులు, సహాయ అధికారులను నియమించామని కలెక్టర్ తెలిపారు.

ప్రమాణ స్వీకారోత్సవానికి 35 బస్సులు కేటాయింపు

ద్వారకా బస్‌స్టేషన్, జూలై 10: నారా చంద్రబాబునాయుడు ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి హాజరయ్యే కార్యకర్తల కోసం విశాఖపట్నం నుంచి 35 బస్సులు కేటాయించినట్టు ఆర్టీసీ విశాఖ రీజియన్ అధికారులు తెలిపారు. జిల్లాలోని ఏడు నియోజక వర్గాలకు ఐదు బస్సులు చొప్పున ఇచ్చినట్టు వెల్లడించారు. ఎమ్మెల్యేలుగా ఎన్నికైనవారు, టీడీపీ నాయకులు ఈ బస్సులు బుక్ చేసుకున్నట్టు అధికారులు పేర్కొన్నారు. ఎక్స్‌ప్రెస్, డీలక్స్, అల్ట్రా డీలక్స్, సూపర్ లగ్జరీ కేటగిరీలకు చెందిన బస్సులను టీడీపీ కార్యకర్తల కోసం కేటాయించినట్టు ఆర్టీసీ రీజనల్ మేనేజర్ అందవరపు అప్పలరాజు తెలిపారు. ఈ బస్సులు మంగళవారం సాయంత్రం/రాత్రి విశాఖపట్నం నుంచి బయలుదేరతాయన్నారు. గన్నవరంలో సీఎం సభ ముగిసిన తరువాత బుధవారం మధ్యాహ్నం అక్కడ నుంచి బయలుదేరి రాత్రికి విశాఖపట్నం చేరుకుంటాయని తెలిపారు.

ఉక్కు కష్టాలు తీరేనా?



రామ్మోహన్‌నాయుడు



శ్రీనివాసవర్మ

కేంద్ర భారీ పరిశ్రమలు, ఉక్కు మంత్రిత్వ శాఖ సహాయమంత్రిగా నరసాపురం ఎంపీ శ్రీనివాసవర్మ

- రాష్ట్రానికి ఈ శాఖ కేటాయించడం ఇదే తొలిసారి
- కర్మాగారానికి మంచి రోజులు వస్తాయని అధికార, కార్మిక వర్గాల ఆశాభావం
- కింజరాపు రామ్మోహన్‌నాయుడుకు పౌర విమానయాన శాఖ
- మరింత వేగంగా భోగాపురం ఎయిర్‌పోర్టు పనులు
- విశాఖ నుంచి ప్రత్యేక కార్గో సర్వీస్‌లకు అవకాశం


విశాఖపట్నం, జూన్ 10 (ఆంధ్రజ్యోతి): విశాఖపట్నానికి మంచి రోజులు వచ్చాయి. కేంద్ర ప్రభుత్వంలో రాష్ట్రానికి చెందిన ఎంపీలకు కీలక మంత్రి పదవులు దక్కడంతో ఇప్పటివరకూ ఉన్న సమస్యలు తొలగిపోనున్నాయి. శ్రీకాకుళం ఎంపీ కె.రామ్మోహన్‌నాయుడుకు కేంద్రం పౌర విమానయాన శాఖ, అదేవిధంగా నరసాపురం ఎంపీ భూపతిరాజు శ్రీనివాసవర్మకు భారీ పరిశ్రమలు, ఉక్కు మంత్రిత్వ శాఖ (సహాయ మంత్రి)లు కేటాయించారు. ఈ రెండింటి వల్ల విశాఖపట్నానికి మేలు జరగనుంది.



విశాఖపట్నం స్టీల్ ప్లాంటు ప్రస్తుతం ఆర్థిక ఇబ్బందుల్లో ఉంది. పూర్తి స్థాయి ఉత్పత్తి జరగడం లేదు. అందుకు అవసరమైన నిధులు, ముడిపదార్థాలు లేవు. రాష్ట్రం ఏర్పాటయ్యాక కేంద్రంలో ఉక్కు శాఖా మంత్రి పదవి తొలిసారి లభించింది. దక్షిణ భారతదేశంలో తీర ప్రాంతానున్న ఏకైన ప్రభుత్వ కర్మాగారం ఇదే. ఇక్కడ ఏడాదికి 80 లక్షల టన్నుల ఉక్కును ఉత్పత్తి చేయవచ్చు. దీని ద్వారా రూ.50 వేల కోట్ల ఆదాయం వస్తుంది. దీనిపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు జీఎస్‌టీ ద్వారా 18 శాతం అంటే రూ.9 వేల కోట్లు ఆదాయం వస్తుంది. ఇవన్నీ జరగాలంటే స్టీల్ ప్లాంటు నిర్వహణకు అవసరమైన నిర్వహణ మూలధనం సమకూర్చాలి. బ్యాంకుల నుంచి రుణం దొరకడానికి రాష్ట్రపతి పేరిట ఉన్న ఉక్కు భూములను ఆర్ఐఎన్ఎల్ పేరిట మార్పించాలి. అప్పుడే సంస్థకు ఆర్థిక పరపతి పెరిగి మార్కెట్‌లో రుణాలు లభిస్తాయి. ఆ దిశగా చర్యలు చేపట్టాల్సి ఉంది. దీనివల్ల మంచి జరుగుతుంది. మంత్రి మనవారే కావడం వల్ల ఇవన్నీ ... మిగతా 4వ పేజీలో

విశాఖలో ప్రశాంతతను నెలకొల్పుతాం

- చట్టాన్ని ఎవరూ అతిక్రమించొద్దు
- సంక్షేమం, అభివృద్ధికి సమ ప్రాధాన్యం
- ఎన్నికల ఫలితాలు వైసీపీ నేతలకు గుణపాఠం
- విశాఖ ఎంపీగా ఎన్నికైన ఎం.శ్రీభరత్



తన కార్యాలయంలో ఎన్టీఆర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎం.శ్రీభరత్

విశాఖపట్నం, జూన్ 10 (ఆంధ్రజ్యోతి): విశాఖ నగరంలో ప్రశాంతతను నెలకొల్పుతామని ఎంపీగా ఎన్నికైన ఎం.శ్రీభరత్ అన్నారు. గతంలో తప్పులు చేసిన వైసీపీ నాయకులు, కార్యకర్తలపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టంచేశారు. ఎంపీగా ఎన్నికైన తరువాత తొలిసారి ఎంవీపీ కాలనీలోని తన కార్యాలయంలో పార్టీ నాయకులు, కార్యకర్తలను కలుసుకున్నారు. ఈ సందర్భంగా శ్రీభరత్ మాట్లాడుతూ చట్టం ముందు అందరూ సమానమేనన్నారు. ఎవరూ చట్టాన్ని అతిక్రమించి ప్రవర్తించవద్దన్నారు. క్రమశిక్షణ కలిగిన తెలుగుదేశం పార్టీలో ప్రతి ఒక్కరూ చట్టాలకు లోబడి ప్రవర్తించాలని, అప్పుడే ప్రజలకు మనపై నమ్మకం ఏర్పడుతుందన్నారు. నాయకులు, కార్యకర్తలు అత్యుత్సాహం ప్రదర్శించి చట్టాన్ని చేతిలోకి తీసుకుని అహంకారంతో వ్యవహరిస్తే ఫలితం ఎలా ఉంటుందో ఇటీవల జరిగిన ఎన్నికల్లో వైసీపీ నాయకులు, కార్యకర్తలకు అర్థమైందన్నారు. అవి వైసీపీకి గుణపాఠమని పేర్కొంటూ విశాఖ వాసులు ప్రశాంతతను కోరుకుంటారన్నారు. ప్రజలు ఇచ్చిన ఘనవిజయాన్ని స్ఫూర్తిగా తీసుకుని పనిచేస్తామన్నారు. రాష్ట్ర ఆర్థిక వనరులను దృష్టిలో పెట్టుకుని ప్రాధాన్యతా క్రమంలో సమస్యలు పరిష్కరిస్తామన్నారు. కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమం విషయంలో సమతూకం పాటిస్తూ రాష్ట్రాన్ని ప్రగతిపథంలో నడిపిస్తుందన్నారు. కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వంలో చేరడం ద్వారా రాష్ట్రానికి రావల్సిన ప్రయోజనాలు సాధించుకుంటామన్నారు. తొలుత ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం 'ఈనాడు' పత్రికాధిపతి రామోజీరావు మృతికి నివాళులర్పించి కార్యకర్తలతో కలిసి రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో విశాఖ తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి ... మిగతా 4వ పేజీలో

నూకాంబిక అమ్మవారిని దర్శించుకున్న పవన్‌కల్యాణ్



అనకాపల్లి నూకాంబిక అమ్మవారిని సోమవారం జనసేన అధినేత పవన్‌కల్యాణ్ దర్శించుకున్నారు. ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో విశాఖ చేరుకున్న ఆయన నేరుగా ఆలయానికి వచ్చారు. ఆలయంలో పవన్ కల్యాణ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం విశాఖపట్నం బయలుదేరారు. - మెయిన్‌లో

మండిపోతున్న కూరగాయల ధరలు

టమాటా రైతుబజార్‌లలో కిలో రూ.48, బయట రూ.75

- ఉల్లి ఆదివారం కిలో రూ.30...సోమవారం రూ.36
- బీన్స్ కిలో రూ.130..అయినా దొరకని వైనం
- చిక్కుడు రకాలు రైతుబజార్లలో కనుమరుగు



(విశాఖపట్నం-ఆంధ్రజ్యోతి)

నగరంలో కూరగాయల ధరలు మండిపోతున్నాయి. టమాటా, ఉల్లిపాయల ధరలు రోజుకు ఒకలా ఉంటున్నాయి. ఒక్క రోజులోనే కిలో రూ.5 నుంచి రూ.6 పెరిగిపోతున్నాయి. టమాటా ప్రస్తుతం స్థానికంగా పండడం లేదు. చిత్తూరు జిల్లా నుంచి దిగుమతి చేసుకుంటున్నారు. అక్కడ పూర్తిస్థాయిలో పంట లేకపోవడంతో రేటు పెరిగిందని చెబుతున్నారు. నాలుగు రోజుల క్రితం రైతుబజార్లలో కిలో రూ.52 చొప్పున విక్రయించారు. అప్పటి నుంచి కిలో రూ.2 అటు ఇటుగా మారుతూ సోమవారం కిలో రూ.48కి వచ్చింది. ఇదే టమాటాను మే నెల మొదటి వారంలో కిలో రూ.30కే విక్రయించారు. ఒక్క నెలలోనే కిలోకి రూ.20 పెరిగింది. బయట మార్కెట్‌లో కిలో రూ.70 నుంచి రూ.80కి అమ్ముతున్నారు. పావు కిలో కొంటే రూ.20 తీసుకుంటున్నారు.

ఉల్లిపాయల ఎగుమతిపై కేంద్రం ఆంక్షలు తొలగించడంతో ఒక్కసారిగా రేటు పెరిగిపోయింది. కర్నూలు పంట ప్రస్తుతం లేదు. మహారాష్ట్ర నుంచే దిగుమతి అవుతోంది. రైతుబజార్లలో ఆదివారం కిలో రూ.30 చొప్పున విక్రయించారు. సోమవారం ఉదయానికల్లా మరో ఆరు రూపాయిలు పెరిగిపోయింది. రైతుబజార్లలో కిలో రూ.36 చొప్పున అమ్ముతుండగా బయట మార్కెట్‌లో రూ.50 నుంచి రూ.60 తీసుకుంటున్నారు.

నగరంలోని రైతుబజార్లలో వంకాయ, ఆనపకాయ, బెండకాయ, అరటికాయలు, కొద్దిగా బీరకాయలు మాత్రమే లభిస్తున్నాయి. ఇతర ప్రాంతాల నుంచి తెప్పిస్తున్న క్యారెట్, క్యాప్సికమ్ విరివిగా దొరుకుతున్నాయి. కాలీఫ్లవర్, క్యాబేజీ కూడా అన్ని బజార్లలో ఉండడం లేదు. బీన్స్ రకాలైతే అసలు కనిపించడం లేదు. బీన్స్, గోరు చిక్కుడు, వంటి రకాలు లేవు.

అల్లం కిలో రూ.160, వెల్లుల్లి రూ.175, పచ్చిమిర్చి కిలో రూ.64 చొప్పున అమ్ముతున్నారు. వీటి ధరలు కొన్ని నెలలుగా కిలో రూ.10 అటుఇటుగా మారుతున్నాయి. దిగి రావడం లేదు. కూరగాయలు ప్రజలకు అందుబాటులో ఉంచాలనే ఆలోచనతో ప్రభుత్వ యంత్రాంగం ప్రత్యేకమైన చర్యలు ఏమీ చేపట్టకపోవడంతో ఇప్పుడు కొరత ఎక్కువైందనే వాదన వినిపిస్తోంది. వాస్తవానికి జిల్లాకు అవసరమైన కూరగాయలను స్థానికంగా పండించేలా జిల్లా వ్యవసాయ, ఉద్యాన శాఖలు సంయుక్తంగా ప్రణాళిక సిద్ధం చేసి, సీజన్ల వారీగా ఆయా పంటలు మార్కెట్‌లోకి వచ్చేలా చూడాల్సి ఉంది. కానీ ఎన్నికల సీజన్ కావడం, అధికారులు ప్రజా సమస్యలను వదిలేయడం వల్ల ఇప్పుడు రైతుబజార్లలో కూరగాయల కొరత ఏర్పడిందనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా జిల్లా అధికారులు దీనిపై సమీక్షించి, అన్నిరకాల కూరగాయలు రైతుబజార్లలో లభించేలా చర్యలు చేపట్టాల్సి ఉంది.

బదిలీల గుబులు

- జీవీఎంసీలో పలువురు అధికారులకు స్థానచలనం?
- ఉన్న పోస్టింగ్ కాపాడుకునే యత్నాల్లో కొందరు
- ఇతర ప్రాంతాలనుంచి నగరానికి వచ్చేందుకు పలువురి ఆసక్తి
- ఎన్నికల కారణంగా బదిలీపై వెళ్లిన వారూ ప్రయత్నాలు
- కొత్త ప్రజా ప్రతినిధుల చుట్టూ సిబ్బంది ప్రదక్షిణలు

(విశాఖపట్నం-ఆంధ్రజ్యోతి)

జీవీఎంసీలో పనిచేస్తున్న అధికారుల్లో బదిలీల గుబులు మొదలైంది. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కొలువుదీరనున్న నేపథ్యంలో ఇప్పుడున్న అధికారుల్లో పలువురికి స్థానం చలనం తప్పదనే ప్రచారం జరుగుతోంది. జీవీఎంసీలో ప్రస్తుతం పనిచేస్తున్న అధికారులంతా వైసీపీ ప్రభుత్వ హయాంలో వచ్చినవారే కావడంతో వారిలో చాలామందికి బదిలీ తప్పదంటున్నారు. దీంతో ఇక్కడే కొనసాగేందుకు ఎక్కువమంది పైరవీలు చేసుకుంటున్నారు.

రాష్ట్రంలోనే జీవీఎంసీకి ప్రత్యేక గుర్తింపు ఉంది. ఇక్కడ పనిచేయాలని ప్రతి అధికారి కోరుకుంటారు. ఒకసారి ఇక్కడ నియామకం జరిగితే బదిలీపై మరో చోటకు వెళ్లడానికి ఇష్టపడరు. 2019లో వైసీపీ అధికారంలోకి రాగానే కమిషనర్‌తోపాటు అదనపు కమిషనర్లు, జోనల్ కమిషనర్లతోపాటు టౌన్‌ప్లానింగ్, ఇంజనీరింగ్ విభాగాల్లోని అధికారులను మార్చేశారు. వారిస్థానంలో తమకు అనుకూలురైన అధికారులను నియమించుకున్నారు. దీంతో వారంతా వైసీపీ నేతలు, ప్రజాప్రతినిధులకు అనుకూలంగా పనిచేశారనే విమర్శలు ఉన్నాయి. వైసీపీ పెద్దల కుట్రలను అధికారులు దగ్గరుండి మరీ అమలు చేశారనే టీడీపీ నేతలు ఆరోపిస్తూ వచ్చారు. తాజా ఎన్నికల్లో కూటమి ఘన విజయం సాధించడంతో జీవీఎంసీలో ప్రక్షాళన తప్పదనే ప్రచారం జరుగుతోంది. దీంతో వైసీపీ హయాంలో ఇక్కడకు వచ్చి అధికారం చలాయించిన వారి గుండెల్లో గుబులు మొదలయింది.

వైసీపీ అధికారంలో ఉండగా తమపట్ల కక్షపూరితంగా వ్యవహరించడంతోపాటు కనీస గౌరవం ఇవ్వలేదనే భావనలో ఉన్న కూటమి నేతలు, ప్రజా ప్రతినిధులు జీవీఎంసీలో పలువురు అధికారులను బదిలీ చేయాలని ఇప్పటికే పార్టీ పెద్దల దృష్టికి తీసుకువెళ్లినట్టు చెబుతున్నారు. ఇదే సమయంలో ఇతర ప్రాంతాల్లో పనిచేస్తున్న ఎంతోమంది జీవీఎంసీలో పోస్టింగ్ దక్కించుకోవాలని ఎదురుచూస్తున్నారు. ఎన్నికల నిబంధనల కారణంగా జీవీఎంసీ నుంచి ఇతర ప్రాంతాలకు బదిలీపై వెళ్లినవారు కూడా తిరిగి వచ్చేందుకు ప్రయత్నాలు ప్రారంభించారు. ఇందులో భాగంగా కొత్తగా ... మిగతా 4వ పేజీలో

'ఏపీఎల్' సీజన్-3 నూతన లోగో ఆవిష్కరణ

» ఆరు జట్లు, 19 మ్యాచ్‌లు » 30 నుంచి ప్రారంభం



లోగోను ఆవిష్కరిస్తున్న శ్రీకర్ భరత్, రిక్కీ బుయ్, నితీష్‌కుమార్‌రెడ్డి

విశాఖపట్నం (స్పోర్ట్సు), జూన్ 10: ఆంధ్ర ప్రీమియర్ లీగ్ సీజన్-3 నూతన లోగోను టీమిండియా క్రికెటర్ శ్రీకర్ భరత్, ఐపీఎల్ ఆటగాళ్లు రిక్కీ బుయ్, నితీష్‌కుమా ర్‌రెడ్డి సోమవారం ఆవి ష్కరించారు. 'మన ఆంధ్ర, మన ఏపీఎల్' నినాదంతో ఈ నెల 30 నుంచి జులై 13వ తేదీ వరకు జరిగే ఈ టోర్నీలో ఆరు ఫ్రాంచైజర్ జ ట్లు పాల్గొంటాయి. బెజవాడ టైగర్స్, ఉత్తరాంధ్ర లయన్స్, గోదావరి టైటాన్స్, రాయలసీమ కింగ్స్, వైజాగ్ వారియర్స్, కోస్టల్ రైడర్స్ మధ్య 19 మ్యాచ్‌లు జరగనున్నాయి. విశాఖలోని ఏసీఏ-వీడీసీఏ స్టేడియంలో 12, కడప స్టేడియంలో ఏడు మ్యాచ్‌లు నిర్వహించనున్నారు. ఈ ఏడాది జరిగిన ఏపీఎల్ ఆటగాళ్ల వేలంలో రైజింగ్ స్టార్స్ పేరిట మారుమూల ప్రాంతాలలోని ప్రతిభ గల 21 మంది క్రికెటర్లను గుర్తించి అవకాశం కల్పించామని ఏసీఏ కార్యదర్శి గోపీనాథరెడ్డి పేర్కొన్నారు. ఐపీఎల్‌తోపాటు దేశవాళీ టోర్నీలలో ఆంధ్ర క్రికెటర్లకు అవకాశం దక్కేందుకు ఏపీఎల్ ఒక ప్లాట్‌ఫామ్‌గా నిలుస్తుందని, ఫ్రాంచైజర్లు ఏపీఎల్ ఆటగాళ్లకు ఐపీఎల్ ఆటగాళ్ల తరహాలో అన్ని సదుపాయాలు కల్పించడం ఆహ్వానించదగ్గ విషయమని క్రికెటర్లు భరత్, రిక్కీబుయ్, నితీష్‌కుమార్‌రెడ్డి హర్షం వ్యక్తంచేశారు.

'విశాఖ అభివృద్ధికి సహకారం'


ఎమ్మెల్యే వంశీకృష్ణను సత్కరిస్తున్న పైడా కృష్ణప్రసాద్, శోభన్‌ప్రకాష్

డాబాగార్డెన్స్, జూన్ 10: విశాఖలో అభివృద్ధి, ఉపాధి తదితర అంశాలపై ఇటీవల జరిగిన ఎన్నికల్లో విజయం సాధించిన కూటమి ఎమ్మెల్యేలు, ఎంపీలతో కలిసి త్వరలోనే ఏపీ ఛాంబర్ నేతృత్వంలోని రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించనున్నట్టు ఆ ప్రతినిధులు తెలిపారు. ఈ మేరకు సోమవారం దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఎన్నికైన వంశీకృష్ణ శ్రీనివాస్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఎన్నికైన ప్రజా ప్రతినిధులతో విశాఖ అభివృద్ధికి కార్యాచరణను రూపొందించేలా చర్యలు తీసుకుంటామని వారు ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ చాంబర్స్ మాజీ ప్రెసిడెంట్ పైడా కృష్ణప్రసాద్, వైస్ ఛైర్మన్ పి.శోభన్‌ప్రకాష్, వుమెన్స్ వింగ్ ఛైర్‌పర్సన్ డా. గీతాశ్రీకాంత్, ఈసీ మెంబర్ సుధీర్ ములగాడ తదితరులు పాల్గొన్నారు.

సహకార సంఘాల పర్సన్ ఇన్‌చార్జులు 70 శాతం రాజీనామా

» మిగిలినవారు ససేమిరా.. వచ్చే నెలాఖరు వరకూ గడువు

విశాఖపట్నం, జూన్ 10 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆదేశాలతో జిల్లాలో 70 శాతం సహకార సంఘాల పర్సన్ ఇన్‌చార్జులు రాజీనామా చేశారు. జిల్లాలో 98 సహకార సంఘాలు ఉండగా గత ప్రభుత్వం పర్సన్ ఇన్‌చార్జులను నియమించారు. ఇంకా జిల్లా కేంద్ర సహకార బ్యాంకు పాలక వర్గానికి ఛైర్‌పర్సన్ ఇన్‌చార్జులను నియమించారు. ఆరు నెలలకు ఒకసారి వీరి పదవీకాలం పొడిగిస్తూ వచ్చింది. వచ్చే నెలాఖరు వరకూ గడువు ఉంది. అయితే ప్రభుత్వం మారిన నేపథ్యంలో ప్రధాన కార్యదర్శి ఆదేశాలతో డీసీసీబీ ఛైర్మన్ కోలా గురువులు మూడు రోజుల క్రితమే తన పదవికి రాజీనామా చేశారు. అయితే ఉమ్మడి జిల్లాలో 98 సొసైటీల్లో 70 సంఘాల పర్సన్ ఇన్‌చార్జులు తమ పదవులకు రాజీనామా చేయగా మిగిలిన వారు ససేమిరా అంటున్నారు. తమకు నోటీసులు ఇస్తే పదవుల నుంచి వైదొలగుతామని చెప్పడంతో సహకార శాఖ అధికారులు ఆచితూచి వ్యవహరిస్తున్నారు. వచ్చే నెలాఖరు వరకు మాత్రమే పదవీకాలం ఉన్నందున అప్పటివరకూ వేచి ఉండాలని భావిస్తున్నారు.

మద్యం మత్తులో యువకుడి హత్య

» స్నేహితుల మధ్య స్వల్ప వివాదానికి బలి
» కంచరపాలెం ఐటీఐ జంక్షన్ వద్ద ఘటన


హతుడు ఉదయ్ (ఫైల్)


కేజీహెచ్‌లో మృతదేహాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

కంచరపాలెం, జూన్ 10 : మద్యం మత్తులో స్నేహితుల మధ్య స్వల్ప వివాదం ఓ యువకుడి ప్రాణం బలిగొంది. కంచరపాలెం పరిధి ఐటీఐ జంక్షన్ ఎదుట సోమవారం తెల్లవారు జామున జరిగిన ఈ హత్య కలకలం సృష్టించింది. ఈ ఉదంతంపై స్థానిక పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఊర్వశి జంక్షన్ జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న నలందనగర్‌లో ఉంటున్న గొల్ల శ్రీరామ్మూర్తికి భార్య, కుమార్తె మంజు, కుమారుడు ఉదయ్ (20) ఉన్నారు. ఉదయ్ ఇంటర్, ఐటీఐ పూర్తిచేసి ప్రస్తుతం ఇంటివద్దే ఖాళీగా ఉంటున్నాడు. తండ్రి శ్రీరామ్మూర్తి వన్‌టౌన్ ఏరియాలో స్కాట్లాండ్ సెక్యూరిటీ సంస్థలో గార్డుగా పనిచేస్తున్నాడు. ఇదిలా ఉండగా ఆదివారం సాయంత్రం ఉదయ్ స్నేహితుని పుట్టినరోజు పార్టీకని చెప్పి బయటకు వెళ్లాడు. రాత్రి 8 గంటలైనా కుమారుడు ఇంటికి రాకపోవడంతో తండ్రి ఉదయ్‌కు ఫోన్ చేశారు. అరగంటలో వచ్చేస్తానని చెప్పడంతో శ్రీరామ్మూర్తి నైట్ డ్యూటీకి వెళ్లిపోయారు. సోమవారం తెల్లవారుజామున స్నేహితుని పుట్టిన రోజు సందర్భంగా మద్యం సేవించిన ఉదయ్, సమీపంలోని గజపతి నగర్ ప్రాంతానికి చెందిన వాడాడ హేమంత్ కుమార్, అలియాస్ గద్దల సాయి మధ్య గొడవ జరిగింది. అక్కడే ఉన్న ఊర్వశి జంక్షన్‌కు చెందిన సత్యాడ సాయికిరణ్, అలియాస్ బాబు సాయి ఉదయ్‌ను చంపేయమని హేమంత్ కుమార్‌కు కత్తిని అందజేశాడు. వెంటనే కత్తితో ఉదయ్ మెడపై హేమంత్ కుమార్ దాడి చేయడంతో తీవ్ర గాయాలైన ఉదయ్ అక్కడికక్కడే కుప్పకూలిపడిపోయాడు. వెంటనే ఉదయ్ స్నేహితులు అభిషేక్, హరీష్, కిరణ్‌ను బైక్‌పై కేజీహెచ్‌కు తీసుకెళ్లారు. వైద్యులు పరీక్షించి మార్గమధ్యలో ఉదయ్ చనిపోయినట్టు ధ్రువీకరించారు. ఉదయ్ తండ్రి శ్రీరామ్మూర్తి ఫిర్యాదు మేరకు నిందితులపై హత్య, ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేశారు. ఘటనా స్థలాన్ని డీసీపీ మేకా సత్తిబాబు, ఏసీపీ అన్నెపు నరిశింహమూర్తి, ఎస్‌ఐలు దివ్యభారతి, రవికుమార్ పరిశీలించారు. హత్య జరిగిన కొద్దీ గంటలకే నిందితుడు హేమంత్ కుమార్, అతనికి సహకరించిన సాయికిరణ్‌ను పోలీసులు అరెస్టు చేశారు. పశ్చిమ ఏసీపీ అన్నెపు నరిశింహమూర్తి కేసును దర్యాప్తు చేస్తున్నారు.

ఘనంగా బాలకృష్ణ జన్మదిన వేడుకలు


చిన్నారులకు పండ్లు అందిస్తున్న బాలకృష్ణ సిటీవైడ్ ఫ్యాన్స్ అధ్యక్షుడు కాళ్ళ శంకర్

డాబాగార్డెన్స్, జూన్ 10: సినీ, రాజకీయ రంగంలోని నందమూరి బాలకృష్ణ అందిస్తున్న సేవలు ఎనలేనివని విశాఖ సిటీవైడ్ నందమూరి బాలకృష్ణ ఫ్యాన్స్ అధ్యక్షులు కాళ్ల శంకర్ అన్నారు. బాలకృష్ణ జన్మదినం పురస్కరించుకుని డాబాగార్డెన్స్ ప్రేమ సమాజంలో విశాఖ సిటీవైడ్ బాలకృష్ణ ఫ్యాన్స్ పలు సేవా కార్యక్రమాలను నిర్వహించారు.అనాథబాల బాలికల మధ్య కేక్ కట్ చేసి మామిడిపండ్లను పంచిపెట్టి సంబరాలు నిర్వహించారు అన్నసమారాధన చేశారు. కార్యక్రమంలో పైడిరాజు, సన్నిరమణ, అప్పలరాజు,రవికుమార్ పాల్గొన్నారు.

కంచరపాలెం: బాలకృష్ణ జన్మదిన వేడుకలను జీవీఎంసీ 55వార్డు గంగన్ననగర్‌లో ఘనంగా నిర్వహించారు. టీడీపీ రాష్ట్ర తెలుగు మహిళా అధికార ప్రతినిధి ఈతలపాక సుజాత ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో కేక్‌ను కట్ చేసి అభిమానులకు పంచిపెట్టారు. అనంతరం వృద్ధులు,మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈతలపాక ఈశ్వరరావు, జి.వీరుబాబు, జి.నాగరాజు, ఎం.అప్పలనాయుడు, శ్రీకాంత్, ప్రకాశ్, గిరి, కె.వాసు, రమా తదితరులు పాల్గొన్నారు. 36వార్డు టీడీపీ నేత బింగిరాజు రెడ్డి కేక్‌ను కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు. కాండ్రేగుల రాజేశ్వరరావు, బండారు అప్పలరాజు, యలమంచలి కనకేశ్వరరావు, చొప్పనాతి ఆదినారాయణ, బాబూరావు, నాగరాజు, వెంకటరావు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో రొట్టెలు, పండ్లు పంపిణీ

అక్కయ్యపాలెం: బాలకృష్ణ ఫ్యాన్స్ అసోసియేషన్, జూనియర్ ఆర్టిస్టుల సంయుక్త ఆధ్వర్యంలో ప్రముఖ సినీ హీరో బాలకృష్ణ జన్మదిన వేడుకలు చెక్కుడు రాయి బిల్డింగ్ సమీపంలోని ప్రియదర్శిని వృద్ధాశ్రమంలో సోమవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సభ్యులు వృద్ధులకు రొట్టెలు, పండ్లు పంపిణీ చేశారు. బాలకృష్ణ ఫ్యాన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పి.ఆదినారాయణ, జూనియర్ ఆర్టిస్టులు బి.వేళాంగిణి, జి.జానకీరామ్, ఎం.విజయ్, పి.త్రినాధరావు, డి.అప్పలరాజు, ఎ.సురేష్, కె. నాగార్జున, సీహెచ్ అరుణ, సింగర్ మల్లిక, ఆశ్రమం ఇన్‌చార్జిలు కె.ఎ. గ్లోరీ, ఎం.డి గులాబ్‌జాన్ పాల్గొన్నారు.

సీతంపేట: సీతంపేటలో నందమూరి బాలకృష్ణ 64వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండీ నజీర్ కేక్ కట్ చేసి సంబరాలు జరిపారు ఈ కార్యక్రమంలో 25వ వార్డు టీడీపీ అధ్యక్షుడు నమ్మి రవికుమార్, రాష్ట్ర టీడీపీ బీసీ కమిటీ కార్యదర్శి బట్ట పరదేశ్ యాదవ్, చింతపల్లి చిన్నపోలారావు, సరపు వెంకట లక్ష్మీ, రాలింగి చిన్నారావు, ఓమ్మ ఆనంద్, సారిపిల్లి కనకరాజు పాల్గొన్నారు.

పద్మశాలి కమిటీ నియామకం

అక్కయ్యపాలెం, జూన్ 10: ఉత్తర నియోజకవర్గ పద్మశాలి కమిటీ నియమితులైంది. అధ్యక్షుడిగా ఇమంది రామారావు (రిటైర్డ్ సైనికుడు), ఉపాధ్యక్షునిగా శేశెట్టి శివ రామకృష్ణ, కార్యదర్శిగా వీవీఆర్ మల్లికార్జునరావు, సంయుక్త కార్యదర్శిగా ఎం.జజగదీశ్వరరావు, మహిళా అధ్యక్షురాలిగా గుడే పార్వతి, కార్యదర్శి సూర్యకుమారి ఎంపికయ్యారు. ఈమేరకు వారిని కమిటీ జిల్లా అధ్యక్షుడు పప్పు రాజారావు,కార్యదర్శి కొప్పల రామ్‌కుమార్ ఆధ్వర్యంలో ఎనభై అడుగుల రోడ్డులోని ప్రైవేటు ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఈ కమిటీని ప్రకటించి సత్కరించారు. అలాగే 44, 47 48, 50, 51 వార్డుల అధ్యక్షులను నియమించారు. సీరాపు రాం బా బు, తిప్పన సూర్యనారాయణ, తిప్పన వెంకటేశ్వరరావు, పప్పు శ్రీను, లక్ష్మణ్ పాల్గొన్నారు.

పాత్రికేయ రంగంలో రామోజీరావు మహోన్నతులు


రామోజీరావు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న జర్నలిస్టులు

సీతంపేట, జూన్ 10: తెలుగు పాత్రికేయ రంగంలో ఈనాడు గ్రూపు సంస్థల ఛైర్మన్ చెరుకూరి రామోజీరావు మహోన్నతులని పలువురు పాత్రికేయులు కొనియాడారు. ద్వారకానగర్ పౌరగ్రంథాలయంలో ఎస్‌డీవీ ఛానల్ ఎగ్జిక్యూటివ్ ఎడిటర్ సత్యనారాయణరావు, విజన్ దినపత్రిక బ్యూరో రవికాంత్ ఆధ్వర్యంలో సోమవారం సంతాప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా రామోజీరావుకు పలువురు జర్నలిస్టులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా లీడర్ దినపత్రిక సంపాదకులు వీవీ రమణమూర్తి మాట్లాడుతూ తెలుగు జర్నలిజం కోసం మాట్లాడాలంటే రామోజీరావు మహోన్నతను తొలుతగా చెప్పుకోవాలన్నారు. ఈనాడు సామాన్యుల గుండె చప్పుడుగా మారడంలో ఆయన కృషి ఎంతో ఉందని కొనియాడారు. ఎన్టీఆర్ రాజకీయంగా విజయం సాధించడంతో ఆయన పాత్ర ఉందన్నారు. మరణానికి ముందే స్మారక చిహ్నం నిర్మించుకున్న గొప్ప వ్యక్తి రామోజీరావు అని అన్నారు. ఈనాడు పత్రిక విలువలు, నైతికతకు పెట్టింది పేరు, సూక్ష్మ అంశాలు సైతం పరిశీలించి వార్తలుగా అందిచేవారన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు, జర్నలిస్టు సంఘాల నాయకులు, ఎడిటర్‌లు శివశంకర్, గంట్ల శ్రీనుబాబు, నారాయణ, వీరభద్రరావు, కూర్మరాజు, ఆనంద్, తదితరులు సంతాపం తెలిపారు.

మళ్లింపు మార్గంలో పలు రైళ్లు

విశాఖపట్నం, జూన్ 10: విజయవాడ డివిజన్ పరిధిలో నిర్మాణ పనులు జరుగుతున్న నేపథ్యంలో పలు రైళ్లను మళ్లింపు మార్గంలో నడిపించనున్నామని సీనియర్ డీసీఎం కే సందీప్ తెలిపారు. ఈనెల 10, 11, 17, 18, 24, 25 తేదీల్లో ఎర్నాకులం-పాట్నా ఎక్స్‌ప్రెస్ (22643); ఈనెల 14, 21, 26వ తేదీల్లో బెంగళూరు-గువహటి ఎక్స్‌ప్రెస్ (12509); ఈనెల 11, 18, 25వ తేదీల్లో సికింద్రాబాద్-షాలిమార్ ఏసీ ఎక్స్‌ప్రెస్ (12774); ఈనెల 11, 14, 15, 17, 18, 21, 22, 24, 25, 28, 29 తేదీల్లో ముంబాయి-భువనేశ్వర్ కోణార్క్ ఎక్స్‌ప్రెస్ (11019); ఈనెల 11, 12, 15, 16, 18, 19, 22, 23, 25, 26, 29, 30 తేదీల్లో లింగంపల్లి-విశాఖ జన్మభూమి ఎక్స్‌ప్రెస్ (12806) రైళ్లు వయా విజయవాడ, గుడివాడ, భీమవరం టౌన్, నిడదవోలు మీదుగా నడుస్తాయి. కాగా , ముంబాయి-భువనేశ్వర్ కోణార్క్ ఎక్స్‌ప్రెస్‌కు (11019) ఏలూరు, తాడేపల్లిగూడెం స్టేషన్లలో; లింగంపల్లి-విశాఖ జన్మభూమి ఎక్స్‌ప్రెస్‌కు (12806) నూజివీడు, ఏలూరు, తాడేపల్లిగూడెం స్టేషన్లలో హాల్ట్ ఉండదని పేర్కొన్నారు.

ఇన్నాళ్లకు స్వరూపానందకు ధర్మం గుర్తుకు వచ్చిందా?

ఏపీ సాధు పరిషత్ అధ్యక్షుడు శ్రీనివాసానంద సరస్వతి స్వామి ధ్వజం



మాట్లాడుతున్న శ్రీ శ్రీనివాసానంద సరస్వతి స్వామి

డాబాగార్డెన్స్, జూన్ 10: ఎన్నికల అనంతరం శారదా పీఠం అధిపతి స్వరూపానంద సరస్వతికి హిందూ ధర్మం, రాజకీయాలకతీతం తదితర అంశాలు గుర్తువచ్చినట్టు ఉందని ఏపీ సాధు పరిషత్ అధ్యక్షులు శ్రీ శ్రీనివాసానంద సరస్వతి స్వామి ఎద్దేవా చేశారు. ఇలాంటి వారు కాషాయం ధరించినందుకు సిగ్గుపడాలని ఆయన ధ్వజమెత్తారు. సోమవారం డాబాగార్డెన్స్ వీజేఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు కాషాయం అంటేనే జనాలు చీదరించుకునేలా స్వరూపానంద సరస్వతి వ్యవహరించారన్నారు. స్వామిజీని చంపినప్పుడు, హిందువులు వేధింపులకు లోనైనప్పుడు ఎందుకు మాట్లాడలేదన్నారు. రామతీర్థంలో రాముడి విగ్రహం శిరస్సు కూల్చినప్పుడు కనీసం పరిశీలించడానికైనా రాలేదన్నారు. స్వరూపానంద సరస్వతి హిందూ ధర్మద్రోహి.. భూ కబ్జాదారుడు అని అన్నారు. విశాఖలో సెటిల్‌మెంట్ చేసుకుంటూ రాజకీయపీఠంగా మార్చారన్నారు. శారదా పీఠం ధర్మం కోసమా.. ధనార్జనకు ఉందో స్పష్టంచేయాలని డిమాండ్ చేశారు. శారదాపీఠం వ్యవహారాలపై సీఐడీ, సీబీఐ విచారణ జరిపించాలన్నారు. పీఠానికి ప్రభుత్వాలు ఇచ్చిన భూములు వెనక్కి తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో వీరాట్‌హిందూ సంఘం అధ్యక్షులు రామచంద్రమూర్తి, శ్రీరామ సేన అధ్యక్షులు టి.శ్రీరామ్, గాయత్రీమాతాజీ, జి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఏయూ వీసీ దోపిడీపై శ్వేతపత్రం విడుదల చేయాలి : జనసేన

సీతంపేట, జూన్ 10: ఆంధ్రయూనివర్సిటీ వీసీగా కాకుండా ప్రసాద్ రెడ్డి ఎస్టేట్ ఆఫీసర్‌గా వ్యవహరిస్తున్నారని జనసేన పార్టీ కార్పొరేటర్ పీ తల మూర్తి యాదవ్ విమర్శించారు. ద్వారకానగర్ పౌరగ్రంథాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏయూలో 19 డిపార్ట్‌మెంట్లను వీసీ ప్రసాద్‌రెడ్డి ఎత్తివేశారన్నారు. వాటిని వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఎటువంటి నోటిఫికేషన్లు ఇవ్వకుండా తన అనుకూలమైన వారిని అడ్డగోలుగా నియమించుకున్నారన్నారు. రూసా నిధులను వీసీ కొల్లగొట్టారని, ఈ అంశంపై శ్వేత పత్రం విడుదల చేయాలని కోరారు. ఏయూ ఆస్తులను వీసీ ప్రసాద్‌రెడ్డి దోచుకున్నారని, వైసీపీ నేతలకు, అధికారులకు అడ్డగోలుగా పీహెచ్‌డీలు ఇచ్చారన్నారు. ఆంధ్రవిశ్వవిద్యాలయానికి ప్రసాద్ రెడ్డి చీడ పురుగులా మారారని ఆరోపించారు. ఆర్కే బీచ్ రోడ్డులో ఈనాడు గ్రూపుల ఛైర్మన్ దివంగత రామోజీరావు విగ్రహం ఏర్పాటుకు జనసేన పార్టీ కృషి చేస్తోందన్నారు. అంతర్జాతీయ ఖ్యాతి గడించిన రామోజీరావుకి భారత రత్న అవార్డు ఇవ్వాలని కోరారు.

మద్యం మత్తులో యువకుడిపై దాడి

జగదాంబ కూడలి, జూన్ 10: మద్యం మత్తులో యువకుడిపై అన్నదమ్ములు దాడి చేసిన ఘటన వన్‌టౌన్‌లో జరిగిన చోటు చేసుకుంది. ఆదివారం రాత్రి జరిగిన ఈ సంఘటనపై వన్‌టౌన్ సీఐ భాస్కర్ అందించి వివరాలివి.. రంగిరీజు వీధి ప్రాంతానికి చెందిన వంగలపూడి రాజీవ్... ఇదేప్రాంతానికి చెందిన అన్నదమ్ములైన సాయి, ప్రేమ్ సాయి కలసి ఆదివారం రాత్రి 10 గంటల సమయంలో కొండపైనఅమ్మవారి గుడి వద్ద మద్యం సేవించారు.ఈ నేపథ్యంలోవంగలపూడి రాజీవ్‌పై అన్నదమ్ములైన సాయి, ప్రేమ్ సాయిలో పాతకక్షలతో బీరు బాటిల్, రాళ్లతో దాడి చేశారు. తలకు తీవ్రగాయమైన రాజీవ్ కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్నారు.దాడి చేసినఅన్నదమ్ములపై హత్యాయత్నం కేసునమోదు చేసినట్టు సీఐ వెల్లడించారు.

జేఈఈ ఫలితాల్లో శ్రీవిశ్వ విద్యార్థుల విజయభేరి


ర్యాంక్‌లు సాధించిన విద్యార్థులతో అధ్యాపక బృందం

సీతంపేట, జూన్ 10: జేఈఈ అడ్వాన్స్‌డ్- 2024 ఫలితాల్లో శ్రీవిశ్వ కాలేజీ విద్యార్థులు అత్యధిక ర్యాంకులతో విజయభేరి మోగించారు. విశాఖపట్నం ఈ విద్యా సంస్థ విద్యార్థులు వివిధ కేటగిరిలలో సత్తా చాటారు. జేఈఈ ఫలితాల్లో పి. ఆదిత్య 557వ ర్యాంకు, బి. షణ్ముఖ చరణ్ 627వ ర్యాంకు, పి.రాకేష్ 902వ ర్యాంకు, ఎం. యశస్వి 950వ ర్యాంకు, జె. శ్రావ్య 956వ ర్యాంక్ సాధించారు. అలాగే, శ్రీ విశ్వ విద్యార్థులు జాతీయ స్థాయిలో 1000లోపు ఐదు ర్యాంకులు, 2000 లోపు 11 ర్యాంకులు, 5000 లోపు 32 ర్యాంకులు, 10,000లోపు 49 ర్యాంకులు సాధించి జేఈఈ అడ్వాన్స్‌డ్- 2024 ఫలితాల్లో అత్యంత ప్రతిభ చూపినట్టు విద్యా సంస్థల ఛైర్మన్ ధర్మరాజు, డైరెక్టర్ పి. సూర్యనారాయణ తెలిపారు. ఈ ఘనత సాధించిన విద్యార్థులకు, వారి తల్లిదండ్రులను, అధ్యాపకులను ఈ సందర్భంగా వారు అభినందించారు.

'ఎసెంట్' విజయకేతనం


జేఈఈలో ర్యాంకు సాధించిన మారుతీకుమార్

సిరిపురం, జూన్ 10: జేఈఈ అడ్వాన్స్‌డ్- 2024 ఫలితాల్లో మరోసారి ఎసెంట్ కళాశాల తమ విశిష్టతకు చాటినట్టు అకాడమిక్ డైరెక్టర్ జి.నాగేశ్వరరావు తెలిపారు. మామిడి వెంకట కనకమారుతీకుమార్ ఆలిండియా స్థాయిలో 26వ ర్యాంకు, డొంక హరీష్‌కుమార్ 402వ ర్యాంకు, అలాగే, 427, 547, 769, 814 తదితర ర్యాంకులను తమ కళాశాల విద్యార్థులు సాధించారన్నారు. 5000లోపు 38 ర్యాంకులు తమ క్యాంపస్‌ల నుంచి రావడం ప్రతిభకు అద్దం పడుతుందన్నారు. దీని వెనుక డైరెక్టర్లు, అధ్యాపక బృందం, కృషి ఉం దన్నారు. ప్రతి విద్యార్థిలో నిక్షిప్తంగా ప్రతిభను వెలికితీసి ఇటువంటి అద్భుత విజయాలను సాధించడం ఎసెంట్‌కు ఆనవాయితీగా మారిందన్నారు.

జడ్పీ అధికారుల అత్యుత్సాహం?

» ఆర్‌డబ్ల్యూఎస్‌లో రూ.36 కోట్ల బిల్లులు క్లియర్ చేసేందుకు యత్నం » వైసీపీ ప్రభుత్వంలో టెండర్లు పిలవకుండా
» నామినేషన్ పద్ధతిపై పనులు అప్పగింత
» ఇప్పుడు వారికి చెల్లింపుల కోసం హడావిడి

విశాఖపట్నం, జూన్ 10 (ఆంధ్రజ్యోతి): గ్రామీణ నీటి సరఫరా విభాగం పరిధిలో గల పథకాల నిర్వహణ, మరమ్మతుల పేరిట సుమారు రూ.36 కోట్లకు సంబంధించిన బిల్లులు మంజూరుకు జిల్లా పరిషత్ అధికారులు హడావిడి పడుతున్నట్టు తెలిసింది. రెండు, మూడు రోజులుగా జడ్పీ అకౌంట్స్ విభాగం సిబ్బందితో బిల్లులు తయారుచేయించి ఆన్‌లైన్‌లో అప్‌లోడ్‌కు యత్నిస్తున్నట్టు జోరుగా ప్రచారం సాగుతుంది. ఏటా గ్రామీణ నీటి సరఫరా విభాగంలో పథకాల నిర్వహణ, మరమ్మతులు, ఇతరత్రా అవసరాలకు నిధులు కేటాయిస్తుంటారు. అయితే ఇందుకోసం గ్రామీణ నీటి సరఫరాలో ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ కింద పనులకు టెండర్లు పిలుస్తారు. కానీ, గత వైసీపీ ప్రభుత్వం నామినేషన్ విధానంలో కాంట్రాక్టర్లకు పనులు అప్పగించింది. ఇటీవల జరిగిన ఎన్నికల్లో వైసీపీ ఓటమి పాలై, కూటమి విజయం సాధించింది. బుధవారం కొత్త ప్రభుత్వం కొలువుదీరనున్నది. ఇటువంటి తరుణంలో జడ్పీ అధికారులు మూడు రోజుల నుంచి రాత్రింబవళ్లు గ్రామీణ నీటి సరఫరా పథకాల నిర్వహణ, మరమ్మతులకు సంబంధించిన బిల్లులు తయారుచేసి ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసుందుకు తొందరపడుతుండడంపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ వ్యవహారంపై జిల్లా యంత్రాంగం దృష్టి సారించాలని పలువురు కోరుతున్నారు.

పబ్‌ల వ్యవహారంపై సైబర్ క్రైమ్ దర్యాప్తు

విశాఖపట్నం, జూన్ 10 (ఆంధ్రజ్యోతి) : నగరంలోని ఆరు పబ్‌లపై రెండు రోజులు కిందట దాడులు చేసిన పోలీసులు ఆ కేసు దర్యాప్తును సైబర్ క్రైమ్‌కు అప్పగించారు. నగరంలోని కొన్ని పబ్‌ల్లో డ్రగ్స్ వినియోగం, అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నట్టు సమాచారం రావడంతో సీపీ రవిశంకర్ అయ్యనార్ ఆకస్మిక దాడులు చేయాలని దిశ ఏసీపీ వివేకానందను ఆదేశించారు. ఈమేరకు పీఎంపాలెం, త్రీటౌన్ పోలీసుల సహకారంతో నగరంలోని ఆరు పబ్‌లపై రెండు రోజుల కిందట అర్ధరాత్రి 12 గంటల సమయంలో దాడులు చేశారు. ఆ సందర్భంగా ఆయా పబ్‌ల్లో డీవీఆర్ హార్డ్ డిస్కులను సీజ్ చేసి పోలీసులు తీసుకెళ్లారు. హార్డ్ డిస్కుల్లోని డేటాను విశ్లేషిస్తే పబ్‌ల్లో జరుగుతున్న వ్యవహారం, సమయపాలన వంటివి స్పష్టంగా తెలుస్తాయని భావించిన సీపీ ఆ బాధ్యతను సైబర్ క్రైమ్ పోలీసులకు అప్పగించారు. సైబర్ క్రైమ్ పోలీసులు హార్డ్‌డిస్కుల్లోని డేటాను విశ్లేషించే పనిలో ప్రస్తుతం బిజీగా ఉన్నారు.

ఎంపీ భరత్‌కు అభినందనలు


ఎంపీ భరత్‌ను సన్మానిస్తున్న నాయకులు

మురళీనగర్, జూన్ 10;విశాఖ ఎంపీగా గెలుపొందిన ఎం. భరత్, నార్త్ ఎమ్మెల్యే పెన్మెత్స విష్ణుకుమార్‌రాజుల విజయం తమకు ఆదర్శమని టీడీపీ నగర అధికార ప్రతినిధి సనపల.వరప్రసాద్ పేర్కొన్నారు. సోమవారం ఎంపీ, విష్ణుకుమార్ రాజును కలసి పుష్పగుచ్ఛమిచ్చి సత్కరించారు. కార్యక్రమంలో న్యాయవాది సనపల.నరసింహ, పి.గౌరి, రామచంద్రరావు, వాకర్స్ క్లబ్ ప్రెసిడెంట్ పల్లా.చంద్రమౌళి ఉన్నారు.

జ్ఞానాపురం: ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యేగా గెలుపొందిన విష్ణుకుమార్‌రాజును జీవీఎంసీ జోన్-5 జోనల్ కమిషనర్ ఆర్.జి.వి . కృష్ణ సోమవారం ఉదయం సీతమ్మధారలోని బీజేపీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలసి పూలమొక్కను అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సీతమ్మధార: విష్ణుకుమార్ రాజుకి తెలుగుశక్తి అధ్యక్షుడు బీవీ రామ్ అభినందనలు తెలిపారు. సీతమ్మధారలోని విష్ణుకుమార్‌రాజును కలిసి సత్కరించారు.

చేతులెత్తేసిన హౌసింగ్ కాంట్రాక్టర్లు

... 3వ పేజీ తరువాయి

అనుకున్నంత వేగంగా జరగలేదు. ప్రధానంగా రాక్‌ట్రీ ఇన్‌ఫ్రా ఇళ్ల నిర్మాణంలో పూర్తిగా విఫలమైంది. జేఎస్‌ఆర్ గ్రూపు కొంతవరకూ పనులు కొనసాగించగా, మిగిలిన చిన్న కంపెనీలు నత్తనడకన చేపట్టాయి. గత నెల మూడో వారం వరకూ 16,585 ఇళ్లకు శ్లాబు వేయగా, 3,850 ఇళ్లు శ్లాబు వరకూ వచ్చాయి. మరో 759 ఇళ్లు గోడల వరకూ అయ్యాయి. ఇంకా 27,953 ఇళ్లు పునాదులు వరకూ కాగా మరొక 29,456 ఇళ్లకు పునాదులు తవ్వారు. ఇంతవరకూ 19,426 ఇళ్ల పనులు ప్రారంభించనేలేదు. ఇప్పటివరకూ చేసిన పనులకు రూ.335 కోట్లు బిల్లులు కింద మంజూరుచేశారు. అంటే సంబంధిత బ్యాంకు నుంచి నిర్మాణాలు చేపట్టే సంస్థ ఖాతాలకు జమచేశారు. అయితే ప్రస్తుతం రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పాటుకానున్నందున జగనన్న కాలనీల్లో ఎక్కువ ఇళ్లు నిర్మించే జేఎస్‌ఆర్ గ్రూపుతోపాటు మిగిలిన చిన్న కంపెనీలు పనులు కొనసాగిస్తాయా?, లేదా? అనే దానిపై సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ప్రస్తుతానికి కొంత స్తబ్దత ఉందని అధికారులు అంటున్నారు. అందుకు ప్రధాన కారణం ఇళ్ల నిర్మాణ పనులను టెండరు ద్వారా కాకుండా అనధికారికంగా అప్పగించడమేనంటున్నారు. ప్రభుత్వంతో సంబంధం లేకుండా లబ్ధిదారులు, బ్యాంకులతో కుదిరిన ఒప్పందానికి చట్టబద్ధతపై గతంలోనే పలువురు అధికారులు సందేహాలు వ్యక్తంచేశారు. అందువల్లనే రెండేళ్ల నుంచి పనులు చేపట్టడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన రాక్‌ట్రీ ఇన్‌ఫ్రాపై చర్యలు తీసుకోలేకపోయారని కొందరు గుర్తుచేస్తున్నారు. కొత్త ప్రభుత్వం ఏర్పాటై హౌసింగ్‌పై విధానపరమైన నిర్ణయం తీసుకున్న తరువాతే జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణాలు వేగవంతం అవుతాయని అంచనా వేస్తున్నారు.

ఉక్కు కష్టాలు తీరేనా?

... 3వ పేజీ తరువాయి

సులువుఅవుతాయని విశాఖ ఉక్కు అధికార, కార్మిక సంఘాలు భావిస్తున్నాయి.

కార్గో విమాన సర్వీసులకు అవకాశం

కింజరాపు రామ్మోహన్‌నాయుడుకు పౌర విమానయాన శాఖ రావడం పట్ల ఏపీ విమాన ప్రయాణికుల సంఘం హర్షం వ్యక్తంచేసింది. విశాఖపట్నానికి ఎప్పటి నుంచో కార్గో విమాన సర్వీసులు లేవు. ఇక్కడి నుంచి విదేశాలకు సముద్ర ఉత్పత్తులు, మందులు, దుస్తులు, ఇతర ఆహార ఉత్పత్తులు ఎగుమతి అవుతున్నాయి. అయితే ప్రత్యేకంగా కార్గో విమానాలు లేకపోవడం వల్ల సముద్ర మార్గాల ద్వారా ఎగుమతి చేస్తున్నారు. దీనికి ఎక్కువ సమయం పడుతోంది. వ్యయం అవుతోంది. మంత్రి ఈ ప్రాంతానికి చెందినవారే కావడం వల్ల కార్గో విమాన సర్వీసులు వీలైనంత త్వరగా తెచ్చుకునే వీలుంది. అంతేకాకుండా రద్దయిన దుబాయ్, శ్రీలంకతో పాటు ఇతర విదేశాలకు కొత్త సర్వీసులు తెచ్చుకోవచ్చు. అదేవిధంగా భోగాపురంలో కొత్త అంతర్జాతీయ విమానాశ్రయం మరింత త్వరగా అందుబాటులోకి తెచ్చుకునే వీలుంది. ఈ ఇద్దరు మంత్రుల వల్ల విశాఖకు మేలు జరుగుతుందని ఈ ప్రాంత ప్రజలు ఆశిస్తున్నారు.

విశాఖలో ప్రశాంతతను నెలకొల్పుతాం

... 3వ పేజీ తరువాయి

రామకృష్ణబాబు, విశాఖ పార్లమెంటు నియోజకవర్గ పార్టీ అధ్యక్షుడు గండి బాబ్జీ, జనసేన నాయకులు పసుపులేటి ఉషాకిరణ్, టీడీపీ నాయకులు ఒమ్మి సన్యాసిరావు, పోతనరెడ్డి, గొలగాని మంగవేణి, పోలారావు, ఆళ్ల శ్రీనివాసరావు కూటమి పార్టీల నేతలు హాజరయ్యారు. శ్రీభరత్‌ను కలిసేందుకు కార్యాలయానికి నాయకులు, కార్యకర్తలు పోటెత్తారు. పలువురు నాయకులు శ్రీభరత్‌ను సత్కరించారు. అంతకు ముందు ఆయన ఎండాడలో ఎంవీవీఎస్ మూర్తి స్మృతి వనాన్ని సందర్శించి నివాళులర్పించారు.

బదిలీల గుబులు

... 3వ పేజీ తరువాయి

ఎన్నికైన ప్రజాప్రతినిధులకు అభినందనలు చెప్పే పేరుతో వారివద్దకు వెళ్లి తమ మనసులోని మాటను బయటపెడుతున్నట్టు సమాచారం. ఈ విషయం తెలుసుకున్న ప్రస్తుతం జీవీఎంసీలో పనిచేస్తున్న అధికారులు తమ పోస్టింగ్‌కు ఢోకా లేకుండా పైరవీలు సాగిస్తున్నారనే ప్రచారం జరుగుతోంది. వారు కూడా కొత్తగా ఎన్నికైన ప్రజా ప్రతినిధులు చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. జీవీఎంసీ కమిషనర్‌తోపాటు అదనపు కమిషనర్లు, చీఫ్ ఇంజనీర్‌తోపాటు జోనల్ కమిషనర్లు, టౌన్‌ప్లానింగ్ అధికారుల్లో చాలామందికి స్థానచలనం తప్పదని కూటమి నేతలు అంటున్నారు.

క్రైం... crime news

వివాహిత ఆత్మహత్య


జ్యోతి మృతదేహం

కూర్మన్నపాలెం, జూన్ 10: మనస్తాపానికి గురైన ఓ వివాహిత ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన దువ్వాడ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకొంది. సీఐ ఎర్రంనాయుడు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. 87వ వార్డు పరిధి కణితి కాళింగుల వీధిలో వ్యాన్ డ్రైవరుగా పనిచేస్తున్న వియ్యపు బాలాజీ, జ్యోతి (26) దంపతులు గత కొన్నేళ్లుగా ఇక్కడ నివాసం ఉంటున్నారు. పెద్దల అంగీకారంతో వీరిద్దరూ 2021లో ప్రేమ వివాహం చేసుకున్నారు. వీరికొక కుమార్తె ఉంది. కాగా సోమవారం ఉదయం బాలాజీ తన తండ్రికి క్యారేజీ తీసుకువెళ్లాలని, త్వరగా వంట చేయమని భార్యకు చెప్పాడు. దీంతో ఆమె పనులన్నీ నేనే చేయాలా, ఆ చాకిరి నేను చేయలేకపోతున్నానంటూ విసుక్కుంటూ బెడ్ రూమ్‌లోకి వెళ్లి గడియ పెట్టుకుంది. దీంతో బాలాజీ తలుపు తెరవాలంటూ గట్టిగా కేకలు వేయడంతో చుట్టుపక్కల వాళ్లు అక్కడకు చేరుకున్నారు. వాళ్లు బలవంతంగా తలుపును విరగ్గొట్టి లోపలకు వెళ్లేసరికి ఫ్యాన్‌కు ఉరి వేసుకుని జ్యోతి కనిపించింది. తక్షణమే ఆమెను కిందకు దించి ఓ ప్రైవేటు ఆస్పత్రికి, అక్కడి నుంచి అగనంపూడి ప్రభుత్వాస్పత్రికి తరలించగా.. అప్పటికే మృతి చెందినట్టు వైద్యులు నిర్ధారించారు. జ్యోతి తల్లి అరుణ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

జేఈఈలో మంచి ర్యాంకు రాలేదని విద్యార్థి ఆత్మహత్య

ఎంవీపీ కాలనీ (విశాఖపట్నం), జూన్ 10: ఇటీవల విడుదలైన జేఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాల్లో మంచి ర్యాంకు రాలేదన్న కారణంతో ఓ విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఎంవీపీ పోలీసులు తెలిపిన వివరాల మేరకు..సెక్టార్-1లో నివాసం ఉంటున్న శ్రీనివాసరావు కుమారుడు సుజిత్‌కుమార్ (17) ఇంటర్ పూర్తిచేశాడు. జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో మంచి ర్యాంకు సాధించి, త్రివేండ్రంలోని ఐఐఎస్‌టీలో చేరాలనుకున్నాడు. ఆశించిన ర్యాంకు రాకపోవడంతో తీవ్ర మనస్తాపానికి గురై సోమవారం తన ఇంటి టెర్రస్ పైనుంచి కిందకు దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. తండ్రి శ్రీనివాసరావు ఫిర్యాదు మేరకు ఎంవీపీ పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి



విశాఖపట్నం, జూన్ 10: రైల్వే స్టేషన్‌లోని మూడో నంబరు ప్లాట్‌ఫామ్‌పై అనారోగ్యంతో పడివున్న గుర్తు తెలియని వ్యక్తిని రైల్వే పోలీసులు సోమవారం గుర్తించి 108 వాహనం ద్వారా కేజీహెచ్‌కు పోలీసులు తరలించారు. ఆయన చికిత్స పొందుతూ సాయంత్రం మృతి చెందినట్టు పోలీసులు తెలిపారు. మృతుని వయస్సు 60 నుంచి 65 ఏళ్లు ఉంటాయని, సిమెంట్ కలర్ టీ షర్టు, బ్లాక్ కలర్ ఫ్యాంట్ ధరించి ఉన్నాడు. ఆయన వివరాలు తెలిసినవారు జీఆర్పీ ఎస్‌హెచ్‌వో ధనుంజయనాయుడు ఫోన్:94406 27547, ఎస్‌ఐ శ్రీనివాస్ ఫోన్:98664 13487లలో సంప్రదించాలన్నారు.

స్పందన కార్యక్రమం వాయిదా

వేపగుంట జూన్ 10: వేపగుంట జోనల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించాల్సిన స్పందన కార్యక్రమం వాయిదా పడింది. రాష్ట్రంలో ఎన్నికల కోడ్ ఎత్తివేసిన అనంతరం తొలి సోమవారం నిర్వహించాల్సిన స్పందనపై ఉన్నతాధికారులు నుంచి ఎటువంటి ఆదేశాలు రాకపోవటంతో ఈ కార్యక్రమాన్ని తాత్కాలికంగా వాయిదా వేశారు. కొద్దిమంది అర్జీదారులు స్పందనకు వచ్చినా ఇక్కడి కార్యాలయంలో మరమ్మతు పనులు జరుగుతుండటంతో వెనుదిరిగి వెళ్లిపోయినట్టు తెలిసింది.

ఇంకుడు గుంతల నిర్మాణానికి శంకుస్థాపన

సింధియా, జూన్ 10: జీవీఎంసీ 40వ వార్డులో ఇంకుడు గుంతల నిర్మాణానికి కార్పొరేటర్ గుండపు నాగేశ్వరరావు సోమవారం శంకుస్థాపన చేశారు. ఏపీ ఫెర్వాజ్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు ఉదయ్, ఉపాధ్యక్షుడు మూర్తి సమకూర్చిన నిధులతో ఇంకుడు గుంతలను నిర్మించనున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఇంకుడు గుంతల నిర్మాణం వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయన్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

సినిమా గైడ్

- **సత్యభామ :** సంగం, ఊర్వశి (కంచరపాలెం), నరసింహ (గోపాలపట్నం), శ్రీకన్య (గాజువాక)
- **మనమే :** జగదాంబ, శ్రీకన్య, శ్రీలక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), సుకన్య (గోపాలపట్నం), మినీమోహిని (గాజువాక), శ్రీహరిపురం (ఎస్.వి.సి.లిఖిత)
- **లవ్ మౌళి :** శారద, లక్ష్మీ (గాజువాక)
- **గోల్డ్ నెం.1 :** శ్రీకాంతి
- **గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి :** శరత్, లక్ష్మీకాంత్ (గాజువాక), అన్నపూర్ణ (కూర్మన్నపాలెం), సీతారామయ్య (పరవాడ), నటరాజ్-1 (పెందుర్తి), శ్రీరాములమ్మ (తగరపువలస)
- **గం గం గణేశా :** శ్రీవెంకటేశ్వర, సౌజన్య (గోపాలపట్నం), అరుణ (పెదగంట్యాడ), గణేష్ (తగరపువలస)
- **భజే వాయు వేగం :** మెలోడి, శ్రీరామ, శ్రీలక్ష్మీనరసింహ-2 (104 ఏరియా), తాతా (తగరపువలస), నటరాజ్-2 (పెందుర్తి)
- **లవ్‌మీ :** గోకుల్, శ్రీనరసింహ (గోపాలపట్నం), శ్రీకన్య-2 (గాజువాక), సప్తగిరి (తగరపువలస)

రైతు బజార్‌లో ధరలు (కిలో/ రూ.ల్లో)

ఉల్లిపాయలు 36, టమాటా 48, వంకాయలు (తెలుపు) 20, వంకాయలు (నలుపు) 20, బెండకాయలు 34, పచ్చిమిర్చి 54, కాకరకాయలు 46, బీరకాయలు 48, ఆనపకాయ 22, కాలీఫ్లవర్ 42, క్యాబేజీ 25, క్యారెట్ 30, దొండకాయలు 24, బంగాళదుంపలు 28, అరటికాయ (పె)6, మునక్కాడలు (కిలో) 54, అల్లం (పాతది) 162, బరబాటి 40, ముల్లంగి 28, నిమ్మకాయలు (కిలో) 65, గోరుచిక్కుడు 38, దోసకాయలు 20, వెల్లుల్లి (పెద్దవి) 180, కొబ్బరికాయ (పెద్దది) 23, బీన్స్ (పెన్సిల్) 124, పొటల్స్ 38, కీరదోస 28, కాప్సికమ్ 80, పొట్లకాయ (పెద్దది) 20, చేమదుంపలు 44, చిలగడదుంపలు 36, కంద 64, దేముడు చిక్కుడు 70, కొండఉసిరి 75, కరివేపాకు (కిలో) 35, కొత్తిమీర (పెద్ద కట్ట) 20, పుదీన (కట్ట) 5, చుక్కకూర (కట్ట) 3, పాలకూర (కట్ట) 3, తోటకూర (కట్ట) 3, మామిడికాయలు 40, బూడిద గుమ్మడికాయ 28, కర్రపెండలం 24, మామిడి అల్లం 70, బొప్పాయి 33, జామకాయలు (కిలో) 48.

కోడిగుడ్లు (నెక్)

(వంద - రూ.లలో)

విశాఖపట్నం	530
విజయనగరం	534
శ్రీకాకుళం	534

చికెన్ ధరలు

బ్యాగ్

రైతు ధర	-- 120
ఫారం ధర	-- 140
విత్ స్కిన్	-- 250
స్కిన్‌లెస్	-- 260


86వ వార్డులోని మురుగు కాలువ వద్ద పందులు


87వ వార్డులో పందులు గుంపుగా సంచరిస్తున్న దృశ్యం

పందుల బెడదతో ప్రజలు బెంబేలు

86, 87 వార్డుల్లో విచ్చలవిడిగా సంచారం

వ్యాధులు విజృంభిస్తాయని భయాందోళన చెందుతున్న ప్రజలు

జీవీఎంసీ అధికారులు నివారణ చర్యలు చేపట్టాలని వేడుకోలు


చెత్తకుప్పల వద్ద పందుల గుంపు

కూర్మన్నపాలెం, జూన్ 10: మహా విశాఖ నగరపాలక సంస్థ (జీవీఎంసీ) 86, 87 వార్డుల్లో పందుల బెడద అధికంగా ఉందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జనావాసాల మధ్య పందులు గుంపులు గుంపులుగా సంచరిస్తుండడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని వాపోతున్నారు.

పందుల పెంపకందారులు పలు ప్రాంతాల్లో ఖాళీగా ఉన్న పార్కులు, శిధిల భవనాలను వాటి ఆవాసాలుగా మార్చడంతో వీటి బెడద అధికంగా ఉంటుంది. అంతేకాక ఇళ్ల సమీపాలలో, వీధి రోడ్లలో పదుల సంఖ్యలో పందులు తిష్ఠ వేస్తున్నాయని, వాటిని తరి మేందుకు ఏ మాత్రం యత్నించినా దాడి చేసేందుకు మీదకు వస్తున్నాయని స్థానికులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. కాలనీల్లో పందులు గుంపులుగా తిరుగుతుండడంతో పిల్లలను బయటకు పంపేందుకు భయపడుతున్నామని పలువురు తల్లిదండ్రులు చెబుతున్నారు. మురుగు కాలువల వద్ద తిష్ఠ వేసి చెత్తాచెదారాన్ని పందులు చిందరవందర చేస్తుండడంతో తీవ్ర దుర్వాసన వస్తుందని, దీంతో పాటు దోమలు విజృంభిస్తున్నాయని ప్రజలు ఆవేదన వెలిబుచ్చుతున్నారు. పారిశుధ్యం అధ్వానంగా మారడంతో జ్వరాలు, అంటువ్యాధులు ప్రబలుతాయేమోనని భయపడుతున్నారు. ఆయా వార్డుల్లోని రహదారులపై రాత్రి వేళల్లో పందుల సంచారం వల్ల ఒక్కోసారి ద్విచక్ర వాహనదారులు వాటిని ఢీకొని ప్రమాదాల బారిన పడుతున్నారు. కాగా గతంలో ఎల్‌వీ నగర్‌లోని ఓ టీచర్‌పై, కణితిలో ఓ చిన్నారిపై పందులు దాడి చేసి గాయపరిచిన సంఘటనలు కూడా చోటుచేసుకున్నాయి. జీవీఎంసీ పారిశుధ్య సిబ్బంది గతంలో పందుల నివారణకు మొక్కుబడిగా పందుల కాల్చివేత కార్యక్రమాన్ని చేపట్టారు. అయితే ఆ తర్వాత పందుల పెంపకందారుల ఒత్తిడితో విరమించుకున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి పందుల నివారణకు పటిష్ఠ చర్యలు చేపట్టాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

అధికారులు చొరవ చూపాలి



87వ వార్డులో పాత వడ్లపూడి, లక్ష్మీపురం, కణితి, సిద్ధార్థనగర్‌లలో ఉన్న విశాలమైన పార్కులు, ఖాళీ స్థలాలు, శిథిలమైన పంప్ హౌస్‌లను పందుల పెంపకందారులు వాటి ఉత్పత్తి కేంద్రాలుగా మార్చారు. పందుల సంచారం అధికమవ్వడంతో పారిశుధ్యం అధ్వానంగా మారి ప్రజలు జ్వరాల బారిన పడి ఆస్పత్రుల చుట్టూ ప్రదక్షణలు చేస్తున్నారు. పందుల ఏరివేతతో పాటు పందుల పెంపకందారులపై జీవీఎంసీ అధికారులు తగిన చర్యలు చేపట్టాలి. శిథిలమైన భవనాల ప్రాంగణాలు, పార్కుల్లో పిచ్చి మొక్క లను తొలగిస్తే కొంతవరకు పందులను నివారించవచ్చు.

-ముద్దపు దామోదర్, లక్ష్మీపురం కాలనీ

పాత ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద బస్సులు ఆపాలి

రిక్వస్ట్ బస్టాప్ ఉన్నా ఆపడం లేదని ప్రయాణికులు గగ్గోలు


పెందుర్తిలోని పాత పీహెచ్‌సీ కూడలి

పెందుర్తి, జూన్ 10: ఇక్కడి పాత ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ) కూడలి వద్ద ఆర్టీసీ బస్సులను ఆపకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఇక్కడి ఆస్పత్రి కూడలి సమీపంలో అనేక కాలనీలు, విద్యా సంస్థలు ఉన్నాయి. ప్రశాంతినగర్, పులగాలిపాలెం, నరవవానిపాలెం, తదితర ప్రాంతాలకు ఇదే ప్రధాన రహదారి మార్గం కావడంతో ఈ కూడలి నుంచే రాకపోకలు సాగిస్తుం టారు. ఐదేళ్ల క్రితం పెందుర్తి, పులగాలిపాలెం రోడ్డులో పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటవ్వడంతో కాలేజీకి అనేక మంది విద్యార్థులు రాకపోకలు సాగిస్తుంటారు. ఇక్కడ రిక్వెస్ట్ బస్టాప్ ఉన్నా నిలిపివేయకపోవడం దారుణమని పలువురు ఆర్టీసీ అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నగరంలోకి ఇక్కడి కూడలి నుంచే ఉద్యోగులు, వ్యాపారులు, విద్యార్థులు అనేక మంది రాకపోకలు సాగిస్తుంటారు.

ఇక్కడ బస్టాప్ ఉన్నా ఆర్టీసీ బస్సులను ఆపకపోవడంతో వారంతా నానాపాట్లు పడుతున్నారు. ఆర్టీసీ బస్సులను ఇక్కడ ఆపకపోవడంతో పెందుర్తి కూడలికి లేదా స్థానిక కళాశాల వద్దనున్న బస్టాప్‌లకు వెళ్లాల్సి వస్తోందని వాపోతున్నారు. ఈ బస్టాప్‌లు దూరం కావడంతో ఆటోలను ఆశ్రయించాల్సి వస్తుందని పలువురు పేర్కొంటున్నారు. దీనివల్ల సమయం, డబ్బు వృథా అవుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఆర్టీసీ ఉన్నతాధికారులు స్పందించి పాత పీహెచ్‌సీ కూడలిలో బస్సులు ఆగేలా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు.


గాజువాకలోని టీడీపీ కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న పల్లా శ్రీనివాసరావు


కేక్ కట్ చేస్తున్న వీవీ కృష్ణారావు

ఘనంగా బాలకృష్ణ జన్మదిన వేడుకలు

గాజువాక, జూన్ 10: హిందూపురం ఎమ్మెల్యే, ప్రముఖ నటుడు నందమూరి బాలకృష్ణ పుట్టినరోజు వేడుకలను సోమవారం పలుచోట్ల ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా గాజువాకలోని టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యేగా ఎన్నికైన పల్లా శ్రీనివాసరావు కేక్ కట్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నందమూరి కుటుంబం నుంచి నటనలో, రాజకీయ నేతగా, ప్రజల్లో నిలిచిన వ్యక్తిగా బాలకృష్ణ నిలిచిపోయారన్నారు. తెలుగు యువత గాజువాక అధ్యక్షుడు బలగ బాలునాయుడు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ గంధం శ్రీనివాస్, నాయకులు గోమాడ వాసు, రౌతు శ్రీనివాస్, ప్రసాదుల శ్రీనివాస్, అనంత్, తదితరులు పాల్గొన్నారు.

కూర్మన్నపాలెం: హిందూపురం ఎమ్మెల్యేగా మూడుమార్లు వరుసగా ఎన్నికై హ్యాట్రిక్ సాధించిన సినీ నటుడు బాలకృష్ణ పుట్టినరోజు వేడుకలను వైజాగ్ ప్రొఫైల్స్ గ్రీన్‌సిటీలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైజాగ్ ప్రొఫైల్స్ డైరెక్టర్ వీవీ కృష్ణారావు కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచిపెట్టారు. ఫార్మా ఉద్యోగుల ప్రతినిధులు పొన్నగంటి మురళీకృష్ణ మాట్లాడుతూ బాలయ్యతో పాటు వీవీ కృష్ణారావు జన్మదినం ఒకేరోజు కావడం విశేషమన్నారు. కార్యక్రమంలో రాజ్యలక్ష్మి, శ్రీను, వెంకటప్ప, రామారావు, సునీల్, గణేశ్, నానాజీ, తదితరులు పాల్గొన్నారు.

శ్రీనగర్: శ్రీనగర్ సమీపంలోని అఫీషియల్ కాలనీలో బాలకృష్ణ జన్మదిన వేడుకలను ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో అభిమానులు ఎస్.మురళీమనోహర్, ఎ.లక్ష్మణరావు, మాధవరావు, సాయి, ఆంజనేయులు, లోకేష్, సురేశ్, తదితరులు పాల్గొన్నారు. అలాగే వడ్లపూడిలోని టీడీపీ 87వ వార్డు కార్యాలయంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి బొండా జగన్ కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. నాయకులు రాజన్ రాజు, విజయరామరాజు, వి.రాంబాబు, డీవీ అప్పారావు, కర్రి కన్నారావు, తదితరులు పాల్గొన్నారు.

మల్కాపురం: స్థానిక హిమాచల్‌నగర్ పెంటమాంబ ఆలయం వద్ద సినీ నటుడు బాలకృష్ణ జన్మదినాన్న పురస్కరించుకుని పశ్చిమ ఎమ్మెల్యేగా ఎన్నికైన గణబాబు కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలకృష్ణ ఒకపక్క సినిమాల్లో రాణిస్తూ మరోపక్క రాజకీయాల్లో ప్రజాసేవ చేస్తున్నారన్నారు. అనంతరం పేదలకు చీరలు పంపిణీ చేశారు.

గాజువాక స్టీల్ సిటీ నందమూరి ఫ్యాన్స్ గౌరవాధ్యక్షుడు నమ్మి గౌరీశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కార్పొరేటర్ పుర్రె పూర్ణశ్రీ సురేశ్ యాదవ్, టీఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు నక్కా లక్ష్మణరావు, ఎం.నరేంద్ర నారాయణరాజు, పల్లా యుగందర్, పొట్టి మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

ఎన్.ఎ.డి. జంక్షన్: జీవీఎంసీ 90వ వార్డులోని టీడీపీ కార్యాలయంలో జరిగిన బాలకృష్ణ పుట్టినరోజు వేడుకల్లో కార్పొరేటర్ బొమ్మిడి రమణ కేక్ కట్ చేశారు. సినీరంగం, రాజకీయాల్లో తనకు సాటిలేరని నిరూపించిన నిజమైన హీరో బాలకృష్ణ అని ఆయన కొనియాడారు. టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు నరవ పైడిరాజు, జి.సురేశ్‌కుమార్, శ్రీనివాస్ చౌదరి, కిశోర్, నరసింగ్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

అగనంపూడి: బాలకృష్ణ జన్మదిన వేడుకలను మడకపాలెంలోని శ్రీలక్ష్మీనృసింహస్వామి ఆలయంలో అభిమాన సంఘం, కూటమి నేతల ఆధ్వర్యంలో నిర్వహించారు. బాలకృష్ణ పేరిట అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు. మాజీ సర్పంచ్ ఎం.రాజునాయుడు, బి.సత్యనారాయణ, పి.అచ్యుత్, బి.చందూరమేశ్, వి.శ్రీను, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.


ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటున్న గణబాబు

56వ వార్డులో పర్యటించిన గణబాబు

ఆర్పీపేట, (కంచరపాలెం), జూన్ 10: పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఎన్నికైన పి.గణబాబు 56వ వార్డులో ఐదో జోన్ అధికారులతో కలిసి పైడిమాంబకాలనీ, మేఘాద్రిపేట కాలనీ తదితర ప్రాంతాల్లో సోమవారం పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాలువలు, గెడ్డలకు మరమ్మతులు చేపట్టాలని కోరారు. పోర్టు క్వార్టర్స్ ప్రాంతం నుంచి వెలువడుతున్న దుమ్ము, ధూళి సమస్యకు పరిష్కారం చూపుతానని ఆయన హామీ ఇచ్చారు. పైడిమాంబకాలనీలో నెలకొన్న తాగునీటి సమస్య పరిష్కరించాలని జెడ్సీకి సూచించారు. కార్పొరేటర్ శరగడం రాజశేఖర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో జోనల్ కమిషనర్ ఆర్‌జివి. కృష్ణ, మళ్ల శంకరరావు, కాలనీల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

అప్పన్నకు వైభవంగా ఆర్జిత సేవలు

సింహాచలం, జూన్ 10: సింహాద్రి అప్పన్న స్వామికి ఆర్జిత సేవలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ప్రభాతారాధనలు జరిపాక ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయదేవేరులతో ప్రత్యేక వేదికపై అధిష్ఠింపజేసి పూజలు చేశారు.

ఎంవీవీఎస్ మూర్తికి ఎంపీ శ్రీభరత్ నివాళి


ఎంవీవీఎస్ మూర్తి స్మృతివనంలో నివాళి అర్పిస్తున్న శ్రీభరత్

ఎండాడ/సాగర్‌నగర్, జూన్ 10 : ఎండాడ - రుషికొండ డబుల్ రోడ్డులో ఉన్న ఎంవీవీఎస్ మూర్తి స్మృతివనంలో ఎంపీ శ్రీభరత్ సోమ వారం నివాళులర్పించారు. స్వర్గీయ ఎంవీవీఎస్ మూర్తి గీతం విద్యాసంస్థలతో పాటు విశాఖ ఎంపీగా సేవలందించారు. ఆయన వారసత్వాన్ని కొనసాగిస్తూ ఎన్నికల్లో శ్రీభరత్ 5 లక్షలకు పైగా భారీ మెజారిటీతో ఎంపీగా గెలుపొందారు. ప్రమాణ స్వీకారం తరువాత విశాఖ వచ్చిన ఆయన తొలుత తన తాత సమాధి వద్ద నివాళులర్పించిన అనంతరం ఎంవీపీ కాలనీలోని పార్టీ కార్యాలయానికి వెళ్లారు. అక్కడ నాయకులు, కార్య కర్తలను కలిసి ధన్యవాదాలు తెలిపారు.

స్టీల్‌ప్లాంటుకు పూర్తి సహకారాన్ని అందించాలని వినతి

ఉక్కుటౌన్‌షిప్, జూన్ 10: స్టీల్‌ప్లాంటుకు పూర్తి సహకారాన్ని అందించాలని కోరుతూ ఎంపీగా ఎన్నికైన శ్రీభరత్‌కు టీఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోగంటి లెనిన్‌బాబు ఆధ్వర్యంలో నాయకులు సోమవారం నగరంలో వినతిపత్రం అందజేశారు. వైసీపీ ప్రభుత్వం స్టీల్‌ప్లాంటుకు నిలిపివేసిన గనుల లీజులను పునరుద్ధరించాలని కోరారు. అలాగే స్టీల్‌ప్లాంట్‌లో పూర్తి స్థాయి ఉత్పత్తి చేసేందుకు సహకారాన్ని అందించాలన్నారు. ఉద్యోగుల సమస్యలు, నిర్వాసితులకు ఉపాధి వంటి అంశాలపై ఆయన సానుకూలంగా స్పందించారని నాయకులు తెలిపారు. కార్యక్రమంలో నమ్మి సింహాద్రి, గుమ్మడి నరేంద్రకుమార్, పొట్ల శ్రీను, రఘుప్రసాద్, శ్రీకాంత్ పాల్గొన్నారు.


నిర్మానుష్యంగా ఉన్న అగనంపూడి ప్రధాన రహదారి

భానుడి ప్రతాపంతో ప్రజలు విలవిల

నిర్మానుష్యంగా మారుతున్న రహదారులు

అగనంపూడి, జూన్ 10: ఎండలు మండి పోతున్నాయి. భానుడు నిప్పులు చెరుగుతున్నాడు. మునుపెన్నడు లేని విధంగా గత కొన్ని రోజులుగా ఎండలు మండిపోతుండడంతో ప్రజలు విలవిల్లాడుతున్నారు. సోమవారం ఉదయం ఎనిమిది గంటల నుంచే భానుడు తన ప్రతాపాన్ని చూపించాడు. సాయంత్రం ఐదు గంటల వరకు ఒకే మాదిరిగా నిప్పులు చెరగడంతో వృద్ధులు, చిన్నారులు అల్లాడిపోయారు. ఎండతో పాటు ఉక్కపోతతో అవస్థలు పడ్డారు. ఎండల కారణంగా ప్రధాన రహదారులతో వీధి రోడ్లు సైతం నిర్మానుష్యంగా దర్శనమిచ్చాయి. ఎండ వేడిమికి భీతిల్లి అత్యవసర పనులుంటే తప్ప ఎవరూ బయటకు వచ్చేందుకు సాహసించలేదు. ఎండల కారణంగా నిత్యం రద్దీగా ఉండే అగనంపూడి, శనివాడ వేపచేట్టు జంక్షన్ జనం లేక వెలవెలబోయాయి. కాగా సూరీడు ప్రతాపం నుంచి సేదతీరేందుకు అత్యధికులు కొబ్బరిబొండాలు, చెరకురసం, శీతల పానీయాల దుకాణాలను ఆశ్రయించడంతో వాటి అమ్మకాలు జోరుగా సాగాయి.

కూటమితో ఉద్యోగులకు మేలు

ఏపీ బీసీ విద్యుత్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు 'పోలాకి'


పోలాకి శ్రీనివాసరావు

విశాఖపట్నం, జూన్ 10 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో కూటమి గెలవడం వల్ల ఉద్యోగ వర్గాలకు మేలు జరుగుతుందని ఏపీ బీసీ విద్యుత్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, భీమిలి జోన్ డీఈ పోలాకి శ్రీనివాసరావు అన్నారు. సోమవారం ఆయన ఇక్కడి విలేకరులతో మాట్లాడారు. కూటమి హయాంలో విద్యుత్ రంగం మరింత పురోగతి సాధిస్తుందని, నిలిచిపోయిన పదోన్నతులకు మోక్షం కలుగుతుందని చెప్పారు. కూటమి ప్రభుత్వం సాఫీగా సాగడానికి సంఘం తరపున పూర్తి సహకారం అందిస్తామన్నారు.

14 నుంచి బాలాజీ దివ్యక్షేత్ర వార్షికోత్సవాలు

వాల్ పోస్టరును ఆవిష్కరించిన పాలకవర్గ సభ్యులు

అక్కిరెడ్డిపాలెం, జూన్ 10: షీలానగర్‌లోని ఎస్టీబీఎల్ ప్రాంగణంలో ఉన్న తిరుమల బాలాజీ దివ్యక్షేత్రం ప్రథమ వార్షికోత్సవాలకు సంబంధించిన వాల్ పోస్టరును సోమవారం దివ్యక్షేత్ర పాలక మండలి సభ్యులు ఆవిష్కరించారు. ఎస్టీబీఎల్ చైర్మన్ గుత్తికొండ బాలాజీ వీరభద్రరావు ఆధ్వర్యంలో ఈ నెల 14న ప్రారంభం కానున్న వార్షిక బ్రహ్మోత్సవాలను ఐదు రోజుల పాటు వైభవంగా నిర్వహిస్తామని సభ్యులు తెలిపారు. ఇందులో భాగంగా 14వ తేదీ సాయంత్రం ఆరు గంటలకు విశ్వక్సేన పూజతో ఉత్సవాలకు అంకురార్పణ చేశాక వాస్తు పూజ, హోమాలు జరుగుతాయన్నారు. 15వ తేదీ ఉదయం శ్రీవారికి తోమాలసేవ, గరుడ ప్రతిష్ఠ, ఆది వాసత్రయ హోమం, సాయంత్రం ధ్వజారోహణం, ప్రధాన హోమం నిర్వహిస్తారని పేర్కొన్నారు. 16వ తేదీ ఉదయం స్వామివారికి పెద్ద శేషవాహన సేవ, సాయంత్రం గరుడ వాహన సేవతో పాటు ప్రత్యేక పూజలు, 17వ తేదీ ఉదయం విశేష పూజలతో పాటు సూర్యప్రభ వాహన సేవ, మధ్యాహ్నం అన్న సమారాధన, సాయంత్రం ముత్యాల పందిరితో వాహనసేవ జరిపాక శ్రీవారి కల్యాణోత్సవాన్ని ఘనంగా జరుపుతామని వారు తెలిపారు. అదేవిధంగా 18వ తేదీ ఉదయం ప్రత్యేక హోమాలు, వసంతోత్సవం తో పాటు శ్రీవారి చక్రస్నానం నిర్వహించనున్నట్టు పాలక మండలి సభ్యులు పేర్కొన్నారు.

కాంప్లెక్స్ నుంచి యాతపాలేనికి బస్సులు నడపాలి

పెదగంట్యాడ, జూన్ 10: ఆర్టీసీ ద్వారకా కాంప్లెక్స్ నుంచి 65వ వార్డు పరిధిలోని యాతపాలెం జంక్షన్ వరకు ఆర్టీసీ బస్సులు నడపాలని కోరుతూ పారిశ్రామిక ప్రాంత గీత కార్మిక నాయకుడు సంపంగి సూరిబాబు సోమవారం ఆర్టీసీ డిప్యూటీ చీఫ్ ట్రాఫిక్ మేనేజర్ జి.సత్యనారాయణకు వినతపత్రం అందజేశారు. వార్డు పరిధిలోని యాతపాలెం, వెంకన్నపాలెం, కొంగపాలెం, కొత్తదిబ్బపాలెం, అశోక్‌నగర్, వాంబే కాలనీ, గిరిజా కాలనీ, ప్రియదర్శనీ కాలనీ, వికాస్‌నగర్ కాలనీ ప్రజలకు ఆర్టీసీ బస్ సౌకర్యం అందుబాటులో లేదన్నారు. అందువల్ల ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి ఎన్ఏడీ, పాత గాజువాక, కొత్తగాజువాక, బీసీ రోడ్డు, వికాస్‌నగర్, ప్రియదర్శనీకాలనీ, వాంబే కాలనీ, అశోక్‌నగర్, కొత్త దిబ్బపాలెం మీదుగా యాతపాలెం జంక్షన్ వరకు బస్సులు నడపాలని విజ్ఞప్తి చేశారు. ఇందుకు స్పందించిన డీసీటీఎం మూడు రోజుల్లో రూట్ సర్వే నిర్వహించి తదుపరి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

అభివృద్ధి పనులు పరిశీలించిన కార్పొరేటర్

అక్కిరెడ్డిపాలెం, జూన్ 10: జీవీఎంసీ 69 వార్డు పరిధిలోని హరిజన జగ్గయ్యపాలెం కాలనీలో నిర్మిస్తున్న రహదారి, కాలువలు, ఇతర అభివృద్ధి పనులను సోమవారం కార్పొరేటర్ కాకి గోవిందరెడ్డి పరిశీలించారు. రోడ్లు, కాలువల నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలను పాటించడంతో పాటు సకాలంలో పూర్తి చేసేలా కృషి చేయాలని ఆయన సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్‌కు సూచించారు. స్థానికంగా నెలకొన్న సమస్యల గురించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట కాలనీ నాయకులు వి.గోపి, పి.వెంకటరమణ, టి.వసంత్, పి.అప్పారావు, జి.ఈశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

విప్లవాత్మక మార్పులకు ఆద్యుడు రామోజీరావు

ఆటోనగర్, జూన్ 10: అక్షర యోధుడు రామోజీరావు మరణం పత్రికా లోకానికి తీరని లోటని, మీడియాలో విప్లవాత్మక మార్పులకు ఆయన ఆద్యుడని విశాఖ ఆటోనగర్ స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ వెల్ఫేర్ అసోషియేషన్ (వాసివా) అధ్యక్షులు సజ్జా పాండురంగ ప్రసాద్ అన్నారు. ఆటోనగర్ వాసివా కార్యాలయంలో సోమవారం రామోజీరావు సంతాపసభను ఏర్పాటు చేశారు. తొలుత ఆయన చిత్రపటం వద్ద అంజలి ఘటించారు. అనంతరం పాండురంగ ప్రసాద్ మాట్లాడుతూ.. పలు రంగాలకు సంబంధించి వివిధ సంస్థలు స్థాపించడం ద్వారా రామోజీరావు లక్షలాది మందికి ఉపాధి కల్పించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పారిశ్రామిక వేత్తలు, వాసివా ప్రతినిధులు పరుచూరి ప్రభాకర్, రామ్‌ప్రసాద్, చీకటి సత్యనారాయణ, కృష్ణప్రసాద్, దామినేని శ్రీనివాస్, ఎంఎస్ఎంఈ ఏడిలు చంద్రమౌళి, ప్రభాకర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

'ప్లేటు ఫిరాయించిన స్వరూపానందేంద్ర సరస్వతి'

విశాఖపట్నం, జూన్ 10: విశాఖ శారదా పీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతి చంద్రబాబు నాయుడును పొగడడం చూస్తే ఆయన ప్లేటు ఫిరాయించినట్టు అర్థమవుతుందని ఏపీ హేతువాద సంఘం అధ్యక్షుడు నార్నె వెంకటసుబ్బయ్య పేర్కొన్నారు. సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. గతంలో జగన్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆయన్ను పొగిడి కొత్తవలస దగ్గర 15 ఎకరాల భూమి కొట్టేశారని, జగన్ కోసం శ్యామల యాగం చేశారని చెప్పారు. 2014లో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఎన్నికైనప్పటి నుంచి వర్షాలు పడడం లేదని ప్రకటించిన స్వరూపానందేంద్ర సరస్వతి ఇప్పుడు చంద్రబాబును పొగడటంలో అంతర్యం ఉందని పేర్కొన్నారు. వైసీపీ ప్రభుత్వం శారదా పీఠానికి ఇచ్చిన భూమిని తిరిగి వెనక్కి తీసుకోవాలని చంద్రబాబును కోరారు.

కేంద్రమంత్రిని కలిసిన కరణంరెడ్డి


బండి సంజయ్‌ను సత్కరిస్తున్న కరణంరెడ్డి నరసింగరావు

గాజువాక, జూన్ 10: కేంద్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన బండి సంజయ్‌ను బీజేపీ గాజువాక నియోజకవర్గ కన్వీనర్ కరణం రెడ్డి నరసింగరావు సోమవారం ఢిల్లీలో కలిసి అభినందనలు తెలిపి దుశ్శాలువాతో సత్కరించారు. విశాఖలో పర్యటించాలని, కేంద్ర మంత్రిగా ఆంధ్రప్రదేశ్ మరింత అభివృద్ధి చెందేందుకు సహకారాన్ని అందించాలని కోరారు. ఆకాంక్షించారు. ఈ సందర్భంగా గాజువాకలో నెలకొన్న ప్రధాన సమస్యలపై వినతిపత్రాన్ని కేంద్ర మంత్రికి ఆయన అందజేశారు.

'ఏపీఎల్' సీజన్-3 నూతన లోగో ఆవిష్కరణ

▸▸ ఆరు జట్లు, 19 మ్యాచ్‌లు ▸▸ 30 నుంచి ప్రారంభం



లోగోను ఆవిష్కరిస్తున్న శ్రీకర్ భరత్, రిక్కీ బుయ్, నితీష్‌కుమార్‌రెడ్డి

విశాఖపట్నం (స్పోర్ట్స్), జూన్ 10: ఆంధ్ర ప్రీమియర్ లీగ్ సీజన్-3 నూతన లోగోను టీమిండియా క్రికెటర్ శ్రీకర్ భరత్, ఐపీఎల్ ఆటగాళ్లు రిక్కీ బుయ్, నితీష్‌కుమా ర్‌రెడ్డి సోమవారం ఆవి ష్కరించారు. 'మన ఆంధ్ర, మన ఏపీఎల్' నినాదంతో ఈ నెల 30 నుంచి జూలై 13వ తేదీ వరకు జరిగే ఈ టోర్నీలో ఆరు ఫ్రాంచైజర్ జట్లు పాల్గొంటాయి. బెజవాడ టైగర్స్, ఉత్తరాంధ్ర లయన్స్, గోదావరి టైటాన్స్, రాయలసీమ కింగ్స్, వైజాగ్ వారియర్స్, కోస్టల్ రైడర్స్ మధ్య 19 మ్యాచ్‌లు జరగనున్నాయి. విశాఖలోని ఏసీఏ-వీడీసీఏ స్టేడియంలో 12, కడప స్టేడియంలో ఏడు మ్యాచ్‌లు నిర్వహించనున్నారు. ఈ ఏడాది జరిగిన ఏపీఎల్ ఆటగాళ్ల వేలంలో రైజింగ్ స్టార్స్ పేరిట మారుమూల ప్రాంతాలలోని ప్రతిభ గల 21 మంది క్రికెటర్లను గుర్తించి అవకాశం కల్పించామని ఏసీఏ కార్యదర్శి గోపీనాథరెడ్డి పేర్కొన్నారు. ఐపీఎల్‌తోపాటు దేశవాళీ టోర్నీలలో ఆంధ్ర క్రికెటర్లకు అవకాశం దక్కేందుకు ఏపీఎల్ ఒక ప్లాట్‌ఫామ్‌గా నిలుస్తుందని, ఫ్రాంచైజర్లు ఏపీఎల్ ఆటగాళ్లకు ఐపీఎల్ ఆటగాళ్ల తరహాలో అన్ని సదుపాయాలు కల్పించడం ఆహ్వానించదగ్గ విషయమని క్రికెటర్లు భరత్, రిక్కీబుయ్, నితీష్‌కుమార్‌రెడ్డి హర్షం వ్యక్తంచేశారు.

'విశాఖ అభివృద్ధికి సహకారం'


ఎమ్మెల్యే వంశీకృష్ణను సత్కరిస్తున్న పైడా కృష్ణప్రసాద్, శోభన్‌ప్రకాశ్

డాబాగార్డెన్స్, జూన్ 10: విశాఖలో అభివృద్ధి, ఉపాధి తదితర అంశాలపై ఇటీవల జరిగిన ఎన్నికల్లో విజయం సాధించిన కూటమి ఎమ్మెల్యేలు, ఎంపీలతో కలిసి త్వరలోనే ఏపీ చాంబర్ నేతృత్వంలోని రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించనున్నట్టు ఆ ప్రతినిధులు తెలిపారు. ఈ మేరకు సోమవారం దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఎన్నికైన వంశీకృష్ణ శ్రీనివాస్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఎన్నికైన ప్రజా ప్రతినిధులతో విశాఖ అభివృద్ధికి కార్యాచరణను రూపొందించేలా చర్యలు తీసుకుంటామని వారు ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ చాంబర్ మాజీ ప్రెసిడెంట్ పైడా కృష్ణప్రసాద్, వైస్ ప్రెసిడెంట్ పి.శోభన్‌ప్రకాశ్, ఉమెన్స్ వింగ్ చైర్‌పర్సన్ డా. గీతాశ్రీకాంత్, ఈసీ మెంబర్ సుధీర్ ములగాడ తదితరులు పాల్గొన్నారు.

సహకార సంఘాల పర్సన్ ఇన్‌చార్జులు 70 శాతం రాజీనామా

▸▸ మిగిలినవారు ససేమిరా.. వచ్చే నెలాఖరు వరకూ గడువు

విశాఖపట్నం, జూన్ 10 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆదేశాలతో జిల్లాలో 70 శాతం సహకార సంఘాల పర్సన్ ఇన్‌చార్జులు రాజీనామా చేశారు. జిల్లాలో 98 సహకార సంఘాలు ఉండగా గత ప్రభుత్వం పర్సన్ ఇన్‌చార్జులను నియమించారు. ఇంకా జిల్లా కేంద్ర సహకార బ్యాంకు పాలక వర్గానికి ఛైర్‌పర్సన్ ఇన్‌చార్జులను నియమించారు. ఆరు నెలలకు ఒకసారి వీరి పదవీకాలం పొడిగిస్తూ వచ్చారు. వచ్చే నెలాఖరు వరకూ గడువు ఉంది. అయితే ప్రభుత్వం మారిన నేపథ్యంలో ప్రధాన కార్యదర్శి ఆదేశాలతో డీసీసీబీ చైర్మన్ కోలా గురువులు మూడు రోజుల క్రితమే తన పదవికి రాజీనామా చేశారు. అయితే ఉమ్మడి జిల్లాలో 98 సొసైటీల్లో 70 సంఘాల పర్సన్ ఇన్‌చార్జులు తమ పదవులకు రాజీనామా చేయగా మిగిలిన వారు ససేమిరా అంటున్నారు. తమకు నోటీసులు ఇస్తే పదవుల నుంచి వైదొలగుతామని చెప్తుండగా సహకార శాఖ అధికారులు ఆదివారం వ్యవహరిస్తున్నారు. వచ్చే నెలాఖరు వరకూ మాత్రమే పదవీకాలం ఉన్నందున అప్పటివరకూ వేచి ఉండాలని భావిస్తున్నారు.

మద్యం మత్తులో యువకుడి హత్య

▸▸ స్నేహితుల మధ్య స్వల్ప వివాదానికి బలి

▸▸ కంచరపాలెం ఐటీఐ జంక్షన్ వద్ద ఘటన


హతుడు ఉదయ్ (ఫైల్)


కేజీహెచ్‌లో మృతదేహాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

కంచరపాలెం, జూన్ 10 : మద్యం మత్తులో స్నేహితుల మధ్య స్వల్ప వివాదం ఓ యువకుడి ప్రాణం బలిగొంది. కంచరపాలెం పరిధి ఐటీఐ జంక్షన్ ఎదుట సోమవారం తెల్లవారు జామున జరిగిన ఈ హత్య కలకలం సృష్టించింది. ఈ ఉదంతంపై స్థానిక పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఊర్వశి జంక్షన్ జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న నలందనగర్‌లో ఉంటున్న గొల్ల శ్రీరామ్మూర్తికి భార్య కుమార్తె మంజు, కుమారుడు ఉదయ్ (20) ఉన్నారు. ఉదయ్ ఇంటర్, ఐటీఐ పూర్తిచేసి ప్రస్తుతం ఇంటివద్దే ఖాళీగా ఉంటున్నాడు. తండ్రి శ్రీరామూర్తి వన్‌టౌన్ ఏరియాలో స్కాట్లాండ్ సెక్యూరిటీ సంస్థలో గార్డుగా పనిచేస్తున్నాడు. ఇదిలా ఉండగా ఆదివారం సాయంత్రం ఉదయ్ స్నేహితుని పుట్టినరోజు పార్టీకని చెప్పి బయటకు వెళ్లాడు. రాత్రి 8 గంటలైనా కుమారుడు ఇంటికి రాకపోవడంతో తండ్రి ఉదయ్‌కు ఫోన్ చేశారు. అరగంటలో వచ్చేస్తానని చెప్పడంతో శ్రీరామ్మూర్తి నైట్ డ్యూటీకి వెళ్లిపోయారు. సోమవారం తెల్లవారుజామున స్నేహితుని పుట్టిన రోజు సందర్భంగా మద్యం సేవించిన ఉదయ్, సమీపంలోని గజపతి నగర్ ప్రాంతానికి చెందిన వాడాడ హేమంత్ కుమార్, అలియాస్ గద్దల సాయి మధ్య గొడవ జరిగింది. అక్కడే ఉన్న ఊర్వశి జంక్షన్‌కు చెందిన సత్యాడ సాయికిరణ్, అలియాస్ బాబు సాయి ఉదయ్‌ను చంపేయమని హేమంత్ కుమార్‌కు కత్తిని అందజేశాడు. వెంటనే కత్తితో ఉదయ్ మెడపై హేమంత్ కుమార్ దాడి చేయడంతో తీవ్ర గాయాలైన ఉదయ్ అక్కడికక్కడే కుప్పకూలిపడిపోయాడు. వెంటనే ఉదయ్ స్నేహితులు అభిషేక్, హరీష్, కిరణ్‌ను బైక్‌పై కేజీహెచ్‌కు తీసుకెళ్లారు. వైద్యులు పరీక్షించి మార్గమధ్యలో ఉదయ్ చనిపోయినట్టు ధ్రువీకరించారు. ఉదయ్ తండ్రి శ్రీరామ్మూర్తి ఫిర్యాదు మేరకు నిందితులపై హత్య, ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేశారు. ఘటనా స్థలాన్ని డీసీపీ మేకా సత్తిబాబు, ఏసీపీ అన్నెపు నరసింహమూర్తి, ఎస్‌ఐలు దివ్యభారతి, రవికుమార్ పరిశీలించారు. హత్య జరిగిన కొద్ది గంటలకే నిందితుడు హేమంత్ కుమార్, అతనికి సహకరించిన సాయికిరణ్‌ను పోలీసులు అరెస్టు చేశారు. పశ్చిమ ఏసీపీ అన్నెపు నరసింహమూర్తి కేసును దర్యాప్తు చేస్తున్నారు.

ఘనంగా బాలకృష్ణ జన్మదిన వేడుకలు


చిన్నారులకు పండ్లు అందిస్తున్న బాలకృష్ణ సిటీవైడ్ ఫ్యాన్స్ అధ్యక్షుడు కాళ్ళ శంకర్

డాబాగార్డెన్స్, జూన్ 10: సినీ, రాజకీయ రంగంలోని నందమూరి బాలకృష్ణ అందిస్తున్న సేవలు ఎనలేనివని విశాఖ సిటీవైడ్ నందమూరి బాలకృష్ణ ఫ్యాన్స్ అధ్యక్షుడు కాళ్ల శంకర్ అన్నారు. బాలకృష్ణ జన్మదినం పురస్కరించుకుని డాబాగార్డెన్స్ ప్రేమ సమాజంలో విశాఖ సిటీవైడ్ బాలకృష్ణ ఫ్యాన్స్ పలు సేవా కార్యక్రమాలను నిర్వహించారు. అనాథలు బాలికల మధ్య కేక్ కట్ చేసి మామిడిపండ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పైడిరాజు, నర్సింగరావు, అప్పలరాజు, రవికుమార్ పాల్గొన్నారు.

కంచరపాలెం: బాలకృష్ణ జన్మదిన వేడుకలను జీవీఎంసీ 55వార్డు గంగస్వామినగర్‌లో ఘనంగా నిర్వహించారు. టీడీపీ రాష్ట్ర తెలుగు మహిళా అధికార ప్రతినిధి ఈతలపాక సుజాత ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో కేక్‌ను కట్ చేసి అభిమానులకు పంచిపెట్టారు. అనంతరం వృద్ధులు,మహిళలకు వివిధ రకాల పండ్లు పంపిణీ చేశారు. ఈతలపాక ఈశ్వరరావు, జీవీ రుబాబు, జి.నాగరాజు, ఎం.అప్పలనాయుడు, శ్రీకాంత్, ప్రకాశ్, గిరి, కె.వాసు, రమా తదితరులు పాల్గొన్నారు. 36వార్డు టీడీపీ నేత బంగారు రెడ్డి కేక్‌ను కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు. కాండ్రేగుల రాజేశ్వరరావు, బుడ్డారు అప్పలరాజు, యలమంచిలి కనకేశ్వరరావు, దొప్పనాతి ఆదినారాయణ, బాబూరావు, నాగరాజు, వెంకటరావు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో రొట్టెలు, పండ్లు పంపిణీ

అక్కయ్యపాలెం: బాలకృష్ణ ఫ్యాన్స్ అసోసియేషన్, జూనియర్ ఆర్టిస్టుల సంయుక్త ఆధ్వర్యంలో ప్రముఖ సినీ హీరో బాలకృష్ణ జన్మదిన వేడుకలు చెక్కుడు రాయి బిల్డింగ్ సమీపంలోని ప్రియదర్శిని వృద్ధాశ్రమంలో సోమవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా నిర్వాసులు వృద్ధులకు రొట్టెలు, పండ్లు పంపిణీ చేశారు. బాలకృష్ణ ఫ్యాన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వి.ఆదినారాయణ, జూనియర్ ఆర్టిస్టుల వివేకానంద్, జి.జానకీరామ్, ఎం.విజయ్, వి.త్రినాధరావు, డి.అప్పలరాజు, ఎ.సురేష్, కె. నాగార్జున, సీహెచ్ అరుణ, సింగర్ మల్లిక, ఆశ్రమం ఇన్‌చార్జులు కె.ఎ. గోరీ, ఎండి గులాబ్‌జాన్ పాల్గొన్నారు.

సీతంపేట: సీతంపేటలో నందమూరి బాలకృష్ణ 64వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండీ నజీర్ కేక్ కట్ చేసి సంబరాలు జరిపారు ఈ కార్యక్రమంలో 25వ వార్డు టీడీపీ అధ్యక్షుడు సమ్మి రవికుమార్, రాష్ట్ర టీడీపీ బీసీ కమిటీ కార్యదర్శి బట్ట పరదేశ్ యాదవ్, చింతపల్లి చిన్నపోలారావు, నరపు వెంకట లక్ష్మి, రాలింగి చిన్నారావు, ఉమ్మ ఆనంద్, సారిపల్లి కనకరాజు పాల్గొన్నారు.

పద్మశాలి కమిటీ నియామకం

అక్కయ్యపాలెం, జూన్ 10: ఉత్తర నియోజకవర్గ పద్మశాలి కమిటీ నియమితులైంది. అధ్యక్షుడిగా ఉమెండి రామారావు (రిటైర్డ్ సైనికుడు), ఉపాధ్యక్షులుగా శెెట్టి శివ రామకృష్ణ, కార్యదర్శిగా వీటీఆర్ మల్లికార్జునరావు, సంయుక్త కార్యదర్శిగా ఎం.జజగదీశ్వరరావు, మహిళా అధ్యక్షురాలిగా గుడే పార్వతి, కార్యదర్శి సూర్యకుమారి ఎంపికయ్యారు. ఈమేరకు వారిని కమిటీ జిల్లా అధ్యక్షుడు పప్పు రాజారావు,కార్యదర్శి కొప్పల రామ్‌కుమార్ ఆధ్వర్యంలో ఎసెెక్ అడుగుల రోడ్డులోని ప్రైవేటు ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఈ కమిటీని ప్రకటించి సత్కరించారు. అలాగే 44, 47 48, 50, 51 వార్డు అధ్యక్షులను నియమించారు. సీరాపు రాం బా బు, తిప్పన సూర్యనారాయణ, తిప్పన వెంకటేశ్వరరావు, పప్పు శ్రీను, లక్ష్మణ్ పాల్గొన్నారు.

పాత్రికేయ రంగంలో రామోజీరావు మహోన్నతులు


రామోజీరావు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న జర్నలిస్టులు


సీతంపేట, జూన్ 10: తెలుగు పాత్రికేయ రంగంలో ఈనాడు గ్రూపు సంస్థల చైర్మన్ చెరుకూరి రామోజీరావు మహోన్నతులని పలువురు పాత్రికేయులు కొనియాడారు. ద్వారకానగర్ పౌరగ్రంథాలయంలో ఎన్‌టీవీ చానల్ ఎగ్జిక్యూటివ్ ఎడిటర్ సత్యనారాయణరావు, విజన్ దినపత్రిక బ్యూరో రవికాంత్ ఆధ్వర్యంలో సోమవారం సంతాప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా రామోజీరావుకు పలువురు జర్నలిస్టులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా లీడర్ దినపత్రిక సంపాదకులు వీవీ రమణమూర్తి మాట్లాడుతూ తెలుగు జర్నలిజం కొత్త పుంతలు తొక్కడంలో రామోజీరావు మహోన్నతుడని తెలుగుకా చెప్పుకోవాలన్నారు. ఈనాడు సామాన్యుల గుండె చప్పుడుగా మారడంలో ఆయన కృషి ఎంతో ఉందని కొనియాడారు. ఎన్టీఆర్ రాజకీయంగా విజయం సాధించడంలో ఆయన పాత్ర ఉందన్నారు. మరణానికి ముందే స్మారక చిహ్నం నిర్మించుకున్న గొప్ప వ్యక్తి రామోజీరావు అని అన్నారు. ఈనాడు పత్రిక విలువలు, నైతికతకు పెట్టింది పేరు, సూక్ష్మ అంశాలు సైతం పరిశీలించి చిత్తశుద్ధితో రాయాలని అభిలషించేవారన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు, జర్నలిస్టు సంఘాల నాయకులు, ఎడిటర్‌లు శివశంకర్, గంట్ల శ్రీనుబాబు, నారాయణ, వీరభద్రరావు, మార్కరాజు, ఆనంద్, తదితరులు సంతాపం తెలిపారు.

మళ్లింపు మార్గంలో పలు రైళ్లు

విశాఖపట్నం, జూన్ 10: విజయవాడ డివిజన్ పరిధిలో నిర్మాణ పనులు జరుగుతున్న నేపథ్యంలో పలు రైళ్లను మళ్లింపు మార్గంలో నడిపించనున్నామని సీనియర్ డీసీఎం కే సందీప్ తెలిపారు. ఈనెల 10, 11, 17, 18, 24, 25 తేదీల్లో ఎర్నాకులం-పాట్నా ఎక్స్‌ప్రెస్ (22643); ఈనెల 14, 21, 28న తేదీల్లో బెంగళూరు-గువాహటి ఎక్స్‌ప్రెస్ (12509); ఈనెల 11, 18, 25వ తేదీల్లో సికింద్రాబాద్-షాలిమార్ ఏసీ ఎక్స్‌ప్రెస్ (12774); ఈనెల 11, 14, 15, 17, 18, 21, 22, 24, 25, 28, 29 తేదీల్లో ముంబాయి-భువనేశ్వర్ కోణార్క్ ఎక్స్‌ప్రెస్ (11019); ఈనెల 11, 12, 15, 16, 18, 19, 22, 23, 25, 26, 29, 30 తేదీల్లో లింగంపల్లి-విశాఖ జన్మభూమి ఎక్స్‌ప్రెస్ (12806) రైళ్లు వయా విజయవాడ, గుడివాడ, భీమవరం టౌన్, నిడదవోలు మీదుగా నడుస్తాయి. కాగా , ముంబాయి-భువనేశ్వర్ కోణార్క్ ఎక్స్‌ప్రెస్ (11019) ఏలూరు, తాడేపల్లిగూడెం స్టేషన్లలో; లింగంపల్లి-విశాఖ జన్మభూమి ఎక్స్‌ప్రెస్‌కు (12806) నూజివీడు, ఏలూరు, తాడేపల్లిగూడెం స్టేషన్లలో హాల్ట్ ఉండదని పేర్కొన్నారు.

ఇన్నాళ్లకు స్వరూపానందకు ధర్మం గుర్తుకు వచ్చిందా?

ఏపీ సాధు పరిషత్ అధ్యక్షుడు శ్రీనివాసానంద సరస్వతి స్వామి ధ్వజం



మాట్లాడుతున్న శ్రీ శ్రీనివాసానంద సరస్వతి స్వామి

డాబాగార్డెన్స్, జూన్ 10: ఎన్నికల అనంతరం శారదా పీఠం అధిపతి స్వరూపానంద సరస్వతికి హిందూ ధర్మం, రాజకీయాలకతీతం తదితర అంశాలు గుర్తుకువచ్చినట్టు ఉందని ఏపీ సాధు పరిషత్ అధ్యక్షులు శ్రీ శ్రీనివాసానంద సరస్వతి స్వామి ఎద్దేవా చేశారు. ఇలాంటి వారు కాషాయం ధరించినందుకు సిగ్గుపడాలని ఆయన ధ్వజమెత్తారు. సోమవారం డాబాగార్డెన్స్ వీజేఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు కాషాయం అంటేనే జనాలు వీడదీసుకునేలా స్వరూపానంద సరస్వతి వ్యవహరించారన్నారు. స్వామీజీని చంపేసినప్పుడు, హిందువులు వేధింపులకు లోనైనప్పుడు ఎందుకు మాట్లాడలేదన్నారు. రామతీర్థంలో రాముడి విగ్రహం శిరస్సు కూల్చినప్పుడు కనీసం పరిశీలించడానికైనా రాలేదన్నారు. స్వరూపానంద సరస్వతి హిందూ ధర్మద్రోహి అని అన్నారు. విశాఖలో సెటిల్‌మెంట్ చేసుకుంటూ రాజకీయపీఠంగా మార్చారన్నారు. శారదా పీఠం ధర్మ కోసమా.. ధనార్జన కోసమా ఉండే స్పష్టంచేయాలని డిమాండ్ చేశారు. శారదాపీఠం వ్యవహారాలపై సీబీఐ, సీబీఐ విచారణ జరిపించాలన్నారు. శారదాపీఠంకు ఇచ్చిన భూములు వెనక్కి తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో వీరబ్రహ్మేంద్ర సంఘం అధ్యక్షులు రామచంద్రమూర్తి, శ్రీరామ సేన అధ్యక్షులు టి.శ్రీరామ్, గాయత్రీమాతాజీ, జె.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఏయూ వీసీ దోపిడీపై శ్వేతపత్రం విడుదల చేయాలి : జనసేన

సీతంపేట, జూన్ 10: ఆంధ్రయూనివర్సిటీ వీసీగా కొనసాగిన ప్రసాద్ రెడ్డి ఎన్నికల ఆఫీసర్‌గా వ్యవహరిస్తున్నారని జనసేన పార్టీ కార్పొరేటర్ పీ తల మూర్తి యాదవ్ విమర్శించారు. ద్వారకానగర్ పౌరగ్రంథాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏయూలో 19 డిపార్ట్‌మెంట్లను వీసీ ప్రసాద్‌రెడ్డి ఎత్తివేశారన్నారు. వాటిని వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఎటువంటి నోటిఫికేషన్లు ఇవ్వకుండా తన అనుకూలమైన వారిని అడ్డగోలుగా నియమించుకున్నారు. రూసా నిధులు వీసీ కొల్లగొట్టారని, ఈ అంశంపై శ్వేత పత్రం విడుదల చేయాలని కోరారు. ఏయూ ఆస్తులను వీసీ ప్రసాద్‌రెడ్డి దోచుకున్నారని, వైసీపీ నేతలకు, అధికారులకు అడ్డగోలుగా పీహెచ్‌డీలు ఇచ్చారన్నారు. ఆంధ్రవిశ్వవిద్యాలయానికి ప్రసాద్ రెడ్డి లీలా పురుషుల మారారని ఆరోపించారు. ఆర్కే బీచ్ రోడ్డులో ఈనాడు గ్రూపుల చైర్మన్ దివంగత రామోజీరావు విగ్రహం ఏర్పాటుకు జనసేన పార్టీ కృషి చేస్తుందన్నారు. అంతర్జాతీయ ఖ్యాతి గడించిన రామోజీరావుకు భారత రత్న అవార్డు ఇవ్వాలని కోరారు.

మద్యం మత్తులో యువకుడిపై దాడి


జగదాంబ కూడలి, జూన్ 10: మద్యం మత్తులో యువకుడిపై అన్నదమ్ములు దాడి చేసిన ఘటన వన్‌టౌన్‌లో జరిగిన చోటు చేసుకుంది. ఆదివారం రాత్రి జరిగిన ఈ సంఘటనపై వన్‌టౌన్ సీఐ బాస్కర్ అందించి వివరాలివి.. రంగిరీజు వీధి ప్రాంతానికి చెందిన సంగంపూడి రాజేష్.. ఇదేప్రాంతానికి చెందిన అన్నదమ్ములైన సాయి, ప్రేమ్ సాయి కలసి ఆదివారం రాత్రి 10 గంటల సమయంలో కొండప్రైవేసుమ్మవారి గుడి వద్ద మద్యం సేవించారు. ఈ నేపథ్యంలోసంగంపూడి రాజేష్‌పై అన్నదమ్ములైన సాయి, ప్రేమ్ సాయిలో పాతకక్షలతో బీరు బాటిల్, రాళ్లతో దాడి చేశారు. తలకు తీవ్రగాయమైన రాజేష్ కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్నారు.దాడి చేసినఅన్నదమ్ములపై హత్యాయత్నం కేసునమోదు చేసినట్టు సీఐ వెల్లడించారు.

జేఈఈ ఫలితాల్లో శ్రీవిశ్వ విద్యార్థుల విజయభేరి


ర్యాంకులు సాధించిన విద్యార్థులతో అధ్యాపక బృందం

సీతంపేట, జూన్ 10: జేఈఈ అడ్వాన్స్‌డ్- 2024 ఫలితాల్లో శ్రీవిశ్వ కాలేజీ విద్యార్థులు జాతీయస్థాయి ర్యాంకులతో విజయభేరీ మోగించారు. విశాఖపట్నం ఈ విద్యాసంస్థ విద్యార్థులు వివిధ కేటగిరీలలో సత్తా చాటారు. జేఈఈ ఫలితాల్లో పి. ఆదిత్య 557వ ర్యాంకు, బి. షణ్ముఖ చరణ్ 627వ ర్యాంకు, వి.రాకేష్ 902వ ర్యాంకు, ఎం.యశస్విని 950వ ర్యాంకు, జె. శ్రావ్య 956వ ర్యాంక్ సాధించారు. అలాగే, శ్రీ విశ్వ విద్యార్థులు జాతీయ స్థాయిలో 1000లోపు ఐదు ర్యాంకులు, 2000 లోపు 11 ర్యాంకులు, 5000 లోపు 32 ర్యాంకులు, 10,000లోపు 49 ర్యాంకులు సాధించి జేఈఈ అడ్వాన్స్‌డ్- 2024 ఫలితాల్లో అత్యంత ప్రతిభ చూపినట్టు విద్యా సంస్థల చైర్మన్ దర్భ రాజు, డైరెక్టర్ పి. సూర్యనారాయణ తెలిపారు. ఈ ఘన సాధించిన విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు, అధ్యాపకులను ఈ సందర్భంగా వారు అభినందించారు.

'ఎసెంట్' విజయకేతనం


జేఈఈలో ర్యాంకు సాధించిన మారుతికుమార్

సిరిపురం, జూన్ 10: జేఈఈ అడ్వాన్స్‌డ్- 2024 ఫలితాల్లో మరోసారి ఎసెంట్ కళాశాల తమ విశిష్టతను చాటినట్టు అకాడమిక్ డైరెక్టర్ జి.నాగేశ్వరరావు తెలిపారు. మామిడి వెంకట కనకమారుతీకుమార్ ఆలిండియా స్థాయిలో 26వ ర్యాంకు, దొంక హరీష్‌కుమార్ 402వ ర్యాంకు, అలాగే, 427, 547, 769, 814 తదితర ర్యాంకులను తమ కళాశాల విద్యార్థులు సాధించారన్నారు. 5000లోపు 38 ర్యాంకులు తమ క్యాంపస్ నుంచి రావడం ప్రతిభకు అద్దం పడుతుందన్నారు. దీని వెనుక డైరెక్టర్లు, అధ్యాపక బృందం, కృషి ఉందన్నారు. ప్రతి విద్యార్థిలో నిక్షిప్తంగా ప్రతిభను వెలికితీసి ఇటువంటి అద్భుత విజయాలను సాధించడం ఎసెంట్‌కు ఆనవాయితీగా మారిందన్నారు.

జడ్పీ అధికారుల అత్యుత్సాహం?

▸▸ ఆర్‌డబ్ల్యూఎస్‌లో రూ.36 కోట్ల బిల్లులు క్లియర్ చేసేందుకు యత్నం ▸▸ వైసీపీ ప్రభుత్వంలో టెండర్లు పిలవకుండా

▸▸ నామినేషన్ పద్ధతిపై పనులు అప్పగింత

▸▸ ఇప్పుడు వారికి చెల్లింపుల కోసం హడావిడి

విశాఖపట్నం, జూన్ 10 (ఆంధ్రజ్యోతి): గ్రామీణ నీటి సరఫరా విభాగం పరిధిలో గత పథకాల నిర్వహణ, మరమ్మతుల పేరిట సుమారు రూ.36 కోట్లకు సంబంధించిన బిల్లులు మంజూరుకు జిల్లా పరిషత్ అధికారులు హడావిడి పడుతున్నట్టు తెలిసింది. రెండు, మూడు రోజులుగా జడ్పీ అకౌంట్స్ విభాగం సిబ్బందితో బిల్లులు తయారుచేయించి ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ కు యత్నిస్తున్నట్టు జోరుగా ప్రచారం సాగుతుంది. ఏటా గ్రామీణ నీటి సరఫరా విభాగంలో పథకాల నిర్వహణ, మరమ్మతులు, ఇతరత్రా అవసరాలకు నిధులు కేటాయిస్తుంటారు. అయితే ఐదుకోట్లు గ్రామీణ నీటి సరఫరాలో ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ కింద పనులకు టెండర్లు పిలుస్తారు. కానీ, గత వైసీపీ ప్రభుత్వం నామినేషన్ విధానంలో కాంట్రాక్టర్లకు పనులు అప్పగించింది. ఇటీవల జరిగిన ఎన్నికల్లో వైసీపీ ఓటమి పాలై, కూటమి విజయం సాధించింది. బుధవారం కొత్త ప్రభుత్వం కొలువుదీరనున్నది. ఇటువంటి తరుణంలో జడ్పీ అధికారులు మూడు రోజుల నుంచి రాత్రింబవళ్లు గ్రామీణ నీటి సరఫరా పథకాల నిర్వహణ, మరమ్మతులకు సంబంధించిన బిల్లులు తయారుచేసి ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసేందుకు తొందరపడుతుండడంపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ వ్యవహారంపై జిల్లా యంత్రాంగం దృష్టి సారించాలని పలువురు కోరుతున్నారు.

పబ్‌ల వ్యవహారంపై సైబర్ క్రైమ్ దర్యాప్తు

విశాఖపట్నం, జూన్ 10 (ఆంధ్రజ్యోతి) : నగరంలోని ఆరు పబ్‌లపై రెండు రోజుల కిందట దాడులు చేసిన పోలీసులు ఆ కేసు దర్యాప్తును సైబర్ క్రైమ్‌కు అప్పగించారు. నగరంలోని కొన్ని పబ్‌ల్లో డ్రగ్స్ వినియోగం, అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నట్టు సమాచారం రావడంతో సీపీ రవిశంకర్ అయ్యన్నార్ ఆకస్మిక దాడులు చేయాలని టాస్క్‌ఫోర్స్ పోలీసులను ఆదేశించారు. ఈమేరకు పీఎంపాలెం, త్రీటౌన్ పోలీసుల సహకారంతో నగరంలోని ఆరు పబ్‌లపై రెండు రోజుల కిందట అర్ధరాత్రి 12 గంటల సమయంలో దాడులు చేశారు. ఆ సందర్భంగా ఆయా పబ్‌ల్లో డీజేలు హార్డ్ డిస్కులను సీజ్ చేసి పోలీసులు తీసుకెళ్లారు. హార్డ్ డిస్కుల్లోని డేటాను విశ్లేషిస్తే పబ్‌ల్లో జరుగుతున్న వ్యవహారం, సమయపాలన వంటివి స్పష్టంగా తెలుస్తాయని భావించిన సీపీ ఆ బాధ్యతను సైబర్ క్రైమ్ పోలీసులకు అప్పగించారు. సైబర్ క్రైమ్ పోలీసులు హార్డ్‌డిస్కుల్లోని డేటాను విశ్లేషించే పనిలో ప్రస్తుతం బిజీగా ఉన్నారు.

ఎంపీ భరత్‌కు అభినందనలు


ఎంపీ భరత్‌ను సన్మానిస్తున్న నాయకులు

మురళీనగర్, జూన్ 10: విశాఖ ఎంపీగా గెలుపొందిన ఎం. భరత్, నార్త్ ఎమ్మెల్యే పెన్మెత్స విష్ణుకుమార్‌రాజులు విజయం తమకు ఆదర్శమని టీడీపీ నగర అధికార ప్రతినిధి నిరసనపటి.వరప్రసాద్ పేర్కొన్నారు. సోమవారం ఎంపీ, విష్ణుకుమార్ రాజులను కలిసి పుష్పగుచ్ఛమిచ్చి సత్కరించారు. కార్యక్రమంలో న్యాయవాది సనపల.నరసింహ, వి.గోరి, రామకృష్ణ, సాధారణ్ కర్ర వైస్ ప్రెసిడెంట్ పల్లా..ధర్మరావులు ఉన్నారు.

జ్ఞానాపురం: ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యేగా గెలుపొందిన విష్ణుకుమార్‌రాజును జీవీఎంసీ జోన్-5 జోనల్ కమిషనర్ ఆర్.జి.వి . కృష్ణ సోమవారం ఉదయం సీతమ్మధారలోని బీజేపీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్కను అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సీతమ్మధార: విష్ణుకుమార్ రాజుకి తెలుగుశక్తి అధ్యక్షుడు బీవీ రామ్ అభినందనలు తెలిపారు. సీతమ్మధారలోని విష్ణుకుమార్‌రాజును కలిసి సత్కరించారు.

చేతులెత్తేసిన హౌసింగ్ కాంట్రాక్టర్లు

... 3వ పేజీ తరువాయి

అనుకున్నంత వేగంగా జరగలేదు. ప్రధానంగా రాక్‌ట్రీ ఇన్‌ఫ్రా ఇళ్ల నిర్మాణంలో పూర్తిగా విఫలమైంది. జేఎన్‌ఆర్ గ్రూపు కొంతవరకూ పనులు కొనసాగించగా, మిగిలిన చిన్న కంపెనీలు నత్తనడకన చేపట్టాయి. గత నెల మూడో వారం వరకూ 16,585 ఇళ్లకు శ్లాబు వేయగా, 3,850 ఇళ్లు శ్లాబు వరకూ వచ్చాయి. మరో 759 ఇళ్లు గోడల వరకూ అయ్యాయి. ఇంకా 27,953 ఇళ్లు పునాదుల వరకూ కాగా మరొక 29,456 ఇళ్లకు పునాదులు తవ్వారు. ఐదవవరకూ 19,426 ఇళ్ల పనులు ప్రారంభించలేదు. ఇప్పటివరకూ చేసిన పనులకు రూ.335 కోట్ల బిల్లులు కింద మంజూరుచేశారు. అంటే సంబంధిత బ్యాంకు నుంచి నిర్మాణాలు చేపట్టే సంస్థ ఖాతాలకు జమచేశారు. అయితే ప్రస్తుతం రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పాటుకానున్నందున జగనన్న కాలనీల్లో ఎక్కువ ఇళ్లు నిర్మించే జేఎన్‌ఆర్ గ్రూపుతోపాటు మిగిలిన చిన్న కంపెనీలు పనులు కొనసాగిస్తాయా, లేదా అనే దానిపై సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ప్రస్తుతానికి కొంత స్తబ్దత ఉందని అధికారులు అంటున్నారు. అందుకు ప్రధాన కారణం ఇళ్ల నిర్మాణ పనులను టెండరు ద్వారా కాకుండా ఆనధికారికంగా అప్పగించడమేనంటున్నారు. ప్రభుత్వంతో సంబంధం లేకుండా లబ్ధిదారులు, బ్యాంకులతో కుదిరిన ఒప్పందానికి చట్టబద్ధతపై గతంలోనే పలువురు అధికారులు సందేహాలు వ్యక్తంచేశారు. అందువల్లనే రెండేళ్ల నుంచి పనులు చేపట్టడంతో నిర్లక్ష్యంగా వ్యవహరించిన రాక్‌ట్రీ ఇన్‌ఫ్రాపై చర్యలు తీసుకోలేకపోయారని కొందరు గుర్తుచేస్తున్నారు. కొత్త ప్రభుత్వం ఏర్పాటైతే హౌసింగ్‌పై విధానపరమైన నిర్ణయం తీసుకున్న తరువాతే జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణాలు వేగవంతం అవుతాయని అంచనా వేస్తున్నారు.

ఉక్కు కష్టాలు తీరేనా?

... 3వ పేజీ తరువాయి

సులువవుతాయని విశాఖ ఉక్కు అధికార, కార్మిక సంఘాలు భావిస్తున్నాయి.

కార్గో విమాన సర్వీసులకు అవకాశం

కింజరాపు రామ్మోహన్‌నాయుడుకు పౌర విమానయాన శాఖ రావడం పట్ల ఏపీ విమాన ప్రయాణికుల సంఘం హర్షం వ్యక్తంచేసింది. విశాఖపట్నానికి ఎప్పటి నుంచో కార్గో విమాన సర్వీసులు లేవు. ఇక్కడి నుంచి విదేశాలకు సముద్ర ఉత్పత్తులు, మందులు, దుస్తులు, ఇతర ఆహార ఉత్పత్తులు ఎగుమతి అవుతున్నాయి. అయితే ప్రత్యేకంగా కార్గో విమాన సర్వీసులు లేకపోవడం వల్ల సముద్ర మార్గాల ద్వారా ఎగుమతి చేస్తున్నారు. దీనికి ఎక్కువ సమయం పడుతోంది. వ్యయం అవుతోంది. మంత్రి ఈ ప్రాంతానికి చెందినవారే కావడం వల్ల కార్గో విమాన సర్వీసులు వీలైనంత త్వరగా తెస్తారని భావిస్తున్నారు. ఇంటర్నేషనల్ విమాన సర్వీసులు కూడా పెరుగుతాయని భావిస్తున్నారు. అలాగే భోగాపురం లో కొత్త అంతర్జాతీయ విమానాశ్రయం మరింత త్వరగా అందుబాటులోకి తెస్తారని భావిస్తున్నారు. ఈ ఇద్దరు మంత్రుల వల్ల విశాఖకు మేలు జరుగుతుందని ఈ ప్రాంత ప్రజలు ఆశిస్తున్నారు.

విశాఖలో ప్రశాంతతను నెలకొల్పుతాం

... 3వ పేజీ తరువాయి

రామకృష్ణబాబు, విశాఖ పార్లమెంట్ నియోజకవర్గ పార్టీ అధ్యక్షుడు గండి బాబ్జీ, జనసేన నాయకులు పసుపులేటి ఉషాకిరణ్, టీడీపీ నాయకులు బొమ్మి సన్యాసిరావు, పోతనరెడ్డి, గొలగాని మంగవేణి, పోలారావు, ఆళ్ల శ్రీనివాసరావు కూటమి పార్టీల నేతలు హాజరయ్యారు. శ్రీభరత్‌ను కలిసేందుకు కార్యాలయానికి నాయకులు, కార్యకర్తలు వేలాదిగా తరలివచ్చారు. పలువురు నాయకులు శ్రీభరత్‌ను సత్కరించారు. అంతకు ముందు ఆయన ఏంవీపీలోని ఎంవీవీఎస్ మూర్తి స్మృతి వనాన్ని సందర్శించి నివాళులర్పించారు.

బదిలీల గుబులు

... 3వ పేజీ తరువాయి

ఎన్నికైన ప్రజాప్రతినిధులకు అభినందనలు చెప్పే పేరుతో వారివద్దకు వెళ్లి తమ మనసులోని మాటను బయటపెడుతున్నట్టు సమాచారం. ఈ విషయం తెలుసుకున్న ప్రస్తుతం జీవీఎంసీలో పనిచేస్తున్న అధికారులు తమ పోస్టింగ్‌కు ఢోకా లేకుండా పైరవీలు సాగిస్తున్నారని ప్రచారం జరుగుతోంది. వారు కూడా కొత్తగా ఎన్నికైన ప్రజా ప్రతినిధుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. జీవీఎంసీ కమిషనర్‌తోపాటు అదనపు కమిషనర్లు, చీఫ్ ఇంజినీర్‌తోపాటు జోనల్ కమిషనర్లు, టౌన్‌ప్లానింగ్ అధికారుల్లో చాలామందికి స్థానచలనం తప్పదని కూటమి నేతలు అంటున్నారు.

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లకు ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించిన పాఠకుల బ్యాంక్ అకౌంట్ ద్వారా/ఇతరత్రా సమ్మిందబడిన /క్లెయిమ్‌లకు, దర్శ వ్యక్తిగత పాఠకులు ప్రకటనదారులతో జరుపుటకు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

ఎన్నికల విజేతలకు ఈ-పోస్ట్ అభినందనలు పంపించండి

ఎంవీపీ కాలనీ, జూన్ 10 : ఎన్నికల్లో విజేతలుగా నిలిచిన నాయకులకు ఈపోస్ట్ ద్వారా రూ. 10లకే అభినందనలు పంపించవచ్చని తపాలా శాఖ సీనియర్ సూపరింటెండెంట్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సమీపంలోని ఏ పోస్ట్ ఆఫీస్ నుంచైనా ఈ సదుపాయం వినియోగించుకోవచ్చని చెప్పారు. ఇలా పంపించే సందేశాలు ఎ4 సైజులో ప్రింట్ కాపీ ఆయా నాయకుల వద్దకు చేరుతుందని తెలిపారు. దేశంలోని 1.55 లక్షల పోస్టాఫీసుల ద్వారా ఏ నాయకుడికైనా సందేశాలను పంపించుకోవచ్చని, అందరూ ఈసేవలను వినియోగించుకోవాలని కోరారు.

అప్పన్నకు వైభవంగా ఆర్జిత సేవలు

సింహాచలం, జూన్ 10 : వరాహలక్ష్మీనృసింహస్వామికి పలు ఆర్జిత సేవలను సోమవారం సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. వేకువజామున సుప్రభాత సేవతో స్వామివారిని మేల్కొలిపి ప్రభాతారాధనలు పూర్తి చేశారు. ఉత్సవ మూర్తి గోవిందరాజస్వామిని ఉభయదేవేరులతో ప్రత్యేక వేదికపై అధిష్టింపజేసి, భక్తుల గోత్రనామాలతో సంకల్పించారు. అనంతరం ఆగమ శాస్త్ర విధానంలో కంకణధారణ, నూతన యజ్ఞోపవీత సమర్పణ చేసి కల్యాణ క్రతువు నిర్వహించారు. అలాగే గోవిందరాజస్వామిని రజిత గరుడ వాహనంపై అధిష్టింపజేసి షోడసోపచారాలు సమర్పించి నృసింహ అష్టోత్తర శతనామార్చన పూజలు చేశారు. మంత్ర పుష్పం, కర్పూర నీరాజనాలిచ్చిన తరువాత భక్తులు వేదాశీర్వచనాలు, ప్రసాదాలు అందజేశారు.

దివ్యాంగుడికి ట్రై సైకిల్ వితరణ

భీమునిపట్నం (రూరల్), జూన్ 10 : మండలంలోని రేఖవానిపాలెం గ్రామానికి చెందిన దివ్యాంగుడు కుప్పిలి ఎల్లాజీకి మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు సతీమణి శారదమ్మ ట్రై సైకిల్‌ను వితరణంగా అందజేశారు. ఎల్లాజీ నడవడానికి ఇబ్బంది పడుతున్న విషయాన్ని తగరపువలసకు చెందిన నాయకులు వి. శ్రీనివాసరెడ్డి, తదితరులు శారదమ్మ దృష్టికి తీసుకువెళ్లడంతో ఆమె ట్రై సైకిల్ కొనుగోలు చేసి పంపించారు. దాన్ని టీడీపీ నాయకులు సోమవారం రేఖవానిపాలెం గ్రామానికి వెళ్లి ఎల్లాజీకి అందజేశారు.

క్రీడాకారులకు దుస్తుల పంపిణీ

తగరపువలస, జూన్ 10 : చిట్టివలసలోని దీనబంధు షటిల్ కోర్టులో 30 మంది క్రీడాకారులకు భీమిలి పట్టణానికి చెందిన స్నిగ్ధ శ్రీదేవి ఫౌండేషన్ అధ్యక్షుడు కె. శ్రీరామచంద్రమూర్తి సోమవారం క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతను క్రీడల్లో ప్రోత్సహించడానికి ఇటువంటి ప్రోత్సాహకాలు అందిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

చెరకు రైతులకు రాయితీలు

పద్మనాభం, జూన్ 10 : మండలంలో విజయరామగజపతిరాజు సహకార చక్కెర కర్మాగారం పరిధిలోని చెరకు రైతులకు ప్యారీ ఇండియా చక్కెర కర్మాగారం ఆధ్వర్యంలో రాయితీలు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని ఆ సంస్థ ప్రతినిధులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సుగర్ కేన్ కమిషనరు ఆదేశాల మేరకు భీమసింగి సహకార చక్కెర కర్మాగారం పరిధిలోని రైతుల నుంచి తమ సంస్థ చెరకు సేకరిస్తుందన్నారు. ఇప్పటికే చెరకు పండిస్తున్న రైతులతో పాటు కొత్తగా పంట వేయడానికి సిద్ధపడిన వారికి కూడా రాయితీ అందజేస్తామన్నారు. దూరపు చాళ్ల పద్ధతిలో చెరకు పండించే రైతుకు ఎకరాకి రూ.12వేలు, సాధారణ పద్ధతిలో పండించే వారికి ఎకరాకి రూ.11వేలు, కార్శి తోటలకు రూ. 2500 రాయితీ ఇస్తామని చెప్పారు. గత ఏడాది అక్టోబరు 1 నుంచి ఈఏడాది జూలై 30లోగా చెరకు వేసిన రైతులకు మాత్రమే ఈ రాయితీ వర్తిస్తుందన్నారు.రాయితీలు పొందిన వారు ఎకరాకి కనీసం 25 నుంచి 30 టన్నుల చెరకు సరఫరా చేయాలన్నారు.

పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

ఆనందపురం, జూన్ 10 : గర్భిణులు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవడంతో పాటు పౌష్టికాహారం తీసుకోవాలని ఆనందపురం పీహెచ్‌సీ వైద్యాధికారి ఎం. గంగునాయుడు చెప్పారు. సోమవారం ఆయన పీహెచ్‌సీలో పీఎంఎంఎస్‌ఐ కార్యక్రమంలో భాగంగా 40 మంది గర్భిణులకు వైద్య పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైద్య సిబ్బంది ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు జరిగేలా చూడాలని ఆదేశించారు. హైరిస్కు ఉన్న గర్భిణిల పట్ల అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది సాంబమూర్తి, కృష్ణ మోహన్, పార్వతమ్మ, ఈశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

సినిమా గైడ్

- **సత్యభామ :** సంగం, ఊర్వశి (కంచరపాలెం), నరసింహా (గోపాలపట్నం), శ్రీకన్య (గాజువాక)
- **మనమే :** జగదాంబ, శ్రీకన్య, శ్రీలక్ష్మీనరసింహా-1 (104 ఏరియా), సుకన్య (గోపాలపట్నం), మినీమోహిని (గాజువాక), శ్రీహరిపురం (ఎస్.వి.సి.లిఖిత)
- **లవ్ మౌళి :** శారద, లక్ష్మీ (గాజువాక)
- **గోల్డ్ నెం.1 :** శ్రీకాంతి
- **గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి :** శరత్, లక్ష్మీకాంత్ (గాజువాక), అన్నపూర్ణ (కూర్మన్నపాలెం), సీతారామయ్య (పరవాడ), నటరాజ్-1 (పెందుర్తి), శ్రీరాములమ్మ (తగరపువలస)
- **గం గం గణేశా :** శ్రీవెంకటేశ్వర, సౌజన్య (గోపాలపట్నం), అరుణ (పెదగంట్యాడ), గణేష్ (తగరపువలస)
- **భజే వాయు వేగం :** మెలోడి, శ్రీరామ, శ్రీలక్ష్మీనరసింహా-2 (104 ఏరియా), తాతా (తగరపువలస), నటరాజ్-2 (పెందుర్తి)
- **లవ్‌మీ :** గోకుల్, శ్రీనరసింహా (గోపాలపట్నం), శ్రీకన్య-2 (గాజువాక), సప్తగిరి (తగరపువలస)

రైతు బజార్‌లో ధరలు (కిలో/ రూ.ల్లో)

ఉల్లిపాయలు 36,టమాటా 48, వంకాయలు (తెలుపు) 20, వంకాయలు (నలుపు) 20, బెండకాయలు 34, పచ్చిమిర్చి 54, కాకరకాయలు 46, బీరకాయలు 48, ఆనపకాయలు 22, కాలీఫ్లవర్ 42, క్యాబేజ్ 25, క్యారేట్ 30, దొండకాయలు 24, బంగాళా దుంపలు 28, అరటికాయ (పె)6, మునక్కాడలు (కిలో) 54, అల్లం (పాతది) 162, బరబటి 40, ముల్లంగి 28, నిమ్మకాయలు (కిలో) 65, గోరుచిక్కుడు 38, దోస కాయలు 20, వెల్లుల్లి (పెద్దవి) 180, కొబ్బరికాయ (పెద్దది) 23, బీన్స్ (పెన్సిల్) 124, పొటల్స్ 38, కీరదోస 28, కాప్సికమ్ 80, పొట్లకాయ (పెద్దది) 20, చేమదుంపలు 44, చిలగడదుంపలు 36,కంద 64, దేముడు చిక్కుడు 70, కొండఉసిరి 75, కరివేపాకు (కిలో) 35, కొత్తిమీర (పెద్దకట్ట) 20, పుదీన (కట్ట) 5, చుక్కకూర (కట్ట) 3, పాలకూర (కట్ట) 3, తోటకూర (కట్ట) 3, మామిడికాయలు 40, బూడిద గుమ్మడికాయ 28, కర్రపెండలం 24, మామిడి అల్లం 70, బొప్పాయి 33, జామకాయలు (కిలో) 48.

కోడిగుడ్లు (నెక్)

(వంద - రూ.లలో)

విశాఖపట్నం	530
విజయనగరం	534
శ్రీకాకుళం	534

చికెన్ ధరలు

బ్యాగ్

రైతు ధర	--	120
ఫారం ధర	--	140
విత్ స్కిన్	--	250
స్కిన్‌లెస్	--	260

చంద్రబాబు పాలనతో ప్రజలకు మేలు

ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు

వెంకోజీపాలెం, జూన్ 10 :కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ ఎన్‌డీఏ విజయం సాధించడంతో ఏయూ పరిపాలన భవనం వద్ద తెలుగు నాడు ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో సోమవారం విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అగ్ర నేతల చిత్రపటాలకు పాలాభిషేకం చేసి, బాణసంచా కాల్చారు. అనంతరం ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు, దక్షిణ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికైన వంశీకృష్ణ శ్రీనివాస్, మాజీ రిజిస్ట్రార్ ఆచార్య ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ జగన్ దుర్మార్గమైన పాలనకు ఉద్యోగులంతా కలిసికట్టుగా బుద్ధి చెప్పారన్నారు. కూటమి ప్రభుత్వంపై ఉద్యోగుల నమ్మకాన్ని వమ్ము కానివ్వకుండా ఏయూను ప్రగతి పథంలో నడిపిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఏయూ టీఎన్‌టీయూసీ నాయకులు పీతల అమరేంద్ర, ఒమ్మి నూకరాజు, బండారి దేముడు, సాయి బలరాం, పల్లా పైడిరాజు, మూర్తి యాదవ్, డొక్కార శ్రీను, వెంకటకృష్ణ, గణేష్, చిరంజీవి పాల్గొన్నారు.



ఏయూలో జరిగిన వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే రామకృష్ణబాబు

పెదవాల్తేరు : తూర్పు వెలగపూడి రామకృష్ణబాబును 17వ వార్డు టీడీపీ నాయకులు, కార్యకర్తలు సోమవారం కలిసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు నరేంద్ర, వాసు, శివ, ఆనంద్, శ్రీను, తారక్ పాల్గొన్నారు.



వెలగపూడిని అభినందిస్తున్న ఉద్యోగ సంఘాల నాయకులు

అభయ గణపతికి మొక్కులు చెల్లింపు

ఆరిలోవ : ఎంపీగా భరత్, ఎమ్మెల్యేగా వెలగపూడి రామకృష్ణబాబు గెలుపొందడంతో పెదగదిలిలోని సాలిపేటలో ఉన్న అభయ గణపతి ఆలయంలో టీడీపీ నాయకులు 101 కొబ్బరికాయలు కొట్టి మొక్కు తీర్చుకున్నారు. అలాగే సినీ నటుడు, హిందుపురం ఎమ్మెల్యే బాలకృష్ణ జన్మదినం సందర్భంగా ఆయన పేరుతో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం వారు ఎంపీ శ్రీభరత్‌ను మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త వానపల్లి గణేష్, 12వ వార్డు టీడీపీ ఇన్‌చార్జి ఒమ్మి అప్పలరాజు, విశాఖ పార్లమెంట్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బుడుమూరు గోవింద్, పార్లమెంటరీ కార్యదర్శి ఒమ్మి పోలారావు, 12వ వార్డు అధ్యక్షుడు గాడి సత్యం, రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి ఒమ్మి సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

కొమ్మాది : మధురవాడ టీడీపీ నాయకులు ఎంపీ శ్రీభరత్‌ను సోమవారం ఎంవీపీ కాలనీలోని పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో 5వ వార్డు అధ్యక్షుడు నాగోతి సత్యనరాయణ, మాజీ కార్పొరేటర్ మన్యాల సోంబాబు, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉద్యోగుల సంఘం సత్కారం

ఎంవీపీ కాలనీ : తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబును ఆయన క్యాంపు కార్యాల యంలో ప్రభుత్వ ఉద్యోగ సంఘాల నాయకులు సోమవారం సత్కరించారు. ప్రజాభిమానం చూరగొన్న నేతగా ఆయన్ను అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో పలు శాఖల ఉద్యోగులు, ఏపీఎన్‌జీఓ అసోసియేషన్ తరపున ఉద్యోగులు పాల్గొన్నారు.

మధురవాడ : చంద్రబాబు పాలనతో రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధి చెందడంతో పాటు ప్రజలకు మేలు జరుగుతుందని కూటమి నాయకులు అన్నారు. సోమవారం వారు ఏడో వార్డులోని నగరంపాలెం, కళానగర్, వాంబేకాలనీ, మధురవాడ కూడలిలో బైక్ ర్యాలీ నిర్వహించి, కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యదర్శి పిళ్లా వెంకటరావు, వార్డు అధ్యక్షుడు పిళ్లా నరసింగరావు, అచ్యుతరావు, అప్పలరాజు, పోతిన ప్రసాద్, సోంపాత్రుడు, పోతిన నాయుడు, టీఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగోతి శివాజీ, నాగోతి సూర్యప్రకాష్, పిళ్లా కాంతారావు, తదితరులు పాల్గొన్నారు.

వీఎంఆర్‌డీఏ చిల్డ్రన్ ఏరీనాలో చంద్రబాబు ప్రమాణ స్వీకారం లైవ్

విశాఖపట్నం, జూన్ 10 (ఆంధ్రజ్యోతి) : ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ఈనెల 12న చేయనున్న ప్రమాణ స్వీకార కార్యక్రమం లైవ్‌ను వీఎంఆర్‌ఆర్‌డీఏ వుడా చిల్డ్రన్ ఏరీనాలో ఏర్పాటు చేసినట్టు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు తెలిపారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గం ప్రజలు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు. ఈమేరకు సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.

దివ్యాంగ విద్యార్థులకు వసతి గృహాల్లో ప్రవేశాలు

పెదవాల్తేరు, జూన్ 10 :జిల్లాలో 4వ తరగతి నుంచి డిగ్రీ చదువుతున్న దివ్యాంగ బాలుర విద్యార్థులకు పెదవాల్తేరు, పెందుర్తిలో ఉన్న వసతి గృహాల్లో 2024- 25 విద్యా సంవత్సరానికి సంబంధించి ప్రవేశాలు కల్పిస్తున్నట్టు విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకురాలు జి. మాధవి తెలిపారు. సోమవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు.వసతి గృహాల్లో చేరిన వారికి ఉచిత భోజనం, వసతితో పాటు కాస్మొటిక్స్, యూనిఫారాలు, నోట్ పుస్తకాలను ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందని చెప్పారు. ఆసక్తి గల వారు పెదవాల్తేరు వసతి గృహం వార్డెన్ ఫోన్ నంబరు 9441466347, పెందుర్తి వసతిగృహం వార్డెన్ ఫోన్ నెం 9505494632 ను సంప్రతించాలని ఆమె సూచించారు.

రెల్లిపేటలో బోరు ఏర్పాటు చేయాలని వినతి

పద్మనాభం, జూన్ 10 : రెడ్డిపల్లి పంచాయతీలోని రెల్లిపేట గ్రామానికి తాగునీటి బోరు మంజూరు చేయాలని ఎంపీపీ కె.రాంబాబును అనంత పద్మనాభ సేవా సంఘం అధ్యక్షుడు డి. గోపీబాబు కోరారు. ఈమేరకు సోమవారం ఆయన మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీకి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యుడు చంద్రరావు, తదితరులు పాల్గొన్నారు.

ఇంటి మీద దాడి చేసిన వ్యక్తిపై కేసు నమోదు

తగరపువలస, జూన్ 10 : జీవీఎంసీ రెండో వార్డు నమ్మివానిపేట వద్ద బీళ్లల మెట్టలో ఇంటిపై దాడి చేసి పెట్రోల్ సీసాలను పగలగొట్టిన వ్యక్తిపై భీమిలి పోలీసులు కేసు నమోదు చేశారు. ఆదివారం సాయంత్రం జరిగిన ఈ సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. డెక్కతిపాలెం గ్రామానికి చెందిన యువతిని తీసుకుపోయారన్న అనుమానంతో ఆమె సోదరుడు అజయ్ తన స్నేహితుడు మణికంఠతో కలిసి బీళ్లలమెట్టలో ఆరోపణలు ఎదుర్కొంటున్న యువకుడు ఇంటికి చేరుకుని అతని కుటుంబ సభ్యులను బెదిరించాడు. తమ కొడుకు ఎక్కడ ఉన్నాడో చెబుతామని వారు చెప్పినా వినకుండా విధ్వంసం చేసి, పెట్రోలు సీసాలను ఇంట్లోకి విసిరాడు. దీంతో ఇంట్లోని కొన్ని వస్తువులు పాడయ్యాయి. బాధితుల ఫిర్యాదు మేరకు భీమిలి పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి, దాడికి పాల్పడిన అజయ్‌పై కేసు నమోదు చేశారు.

'ప్లేటు ఫిరాయించిన స్వరూపానందేంద్ర సరస్వతి'

విశాఖపట్నం, జూన్ 10 : విశాఖ శారదా పీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతి చంద్రబాబు నాయుడును పొగడటం చూస్తే ఆయన ప్లేట్ ఫిరాయించినట్టు అర్థమవుతుందని ఏపీ హేతువాద సంఘం అధ్యక్షుడు నార్నె వెంకట సుబ్బయ్య పేర్కొన్నారు. సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. గతంలో జగన్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆయన్ను పొగిడి కొత్తవలస దగ్గర 15 ఎకరాల భూమి కొట్టేశారని, జగన్ కోసం శ్యామల యాగం చేశారని చెప్పారు.2014లో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఎన్నికైనప్పటి నుంచి వర్షాలు పడడం లేదని ప్రకటించిన స్వరూపానందేంద్ర సరస్వతి ఇప్పుడు చంద్రబాబును పొగడటంలో అంతర్యం ఉందని పేర్కొన్నారు. వైసీపీ ప్రభుత్వం శారదా పీఠానికి ఇచ్చిన భూమిని తిరిగి వెనక్కి తీసుకోవాలని కోరారు.

కూటమితో ఉద్యోగులకు మేలు

ఏపీ బీసీ విద్యుత్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పోలాకి



విశాఖపట్నం, జూన్ 10 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రంలో కూటమి గెలవడం వల్ల ఉద్యోగ వర్గాలకు మేలు జరుగుతుందని ఏపీ బీసీ విద్యుత్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, భీమిలి జోన్ డీఈ పోలాకి శ్రీనివాసరావు అన్నారు. సోమవారం ఆయన ఇక్కడి విలేకరులతో మాట్లాడారు. కూటమి హయాంలో విద్యుత్ రంగం మరింత పురోగతి సాధిస్తుందని,నిలిచిపోయిన పదోన్నతులకు మోక్షం కలుగుతుందని చెప్పారు. కూటమి ప్రభుత్వం సాఫీగా సాగడానికి సంఘం తరపున పూర్తి సహకారం అందిస్తామన్నారు.

13న తాగునీటి సరఫరా నిలిపివేత

భీమునిపట్నం, జూన్ 10 : పట్టణంలో పైపులైన్ నిర్మాణ పనులు జరుగుతుండడంతో ఈనెల 13న కొళాయిల ద్వారా తాగునీటి సరఫరా నిలిపివేయనున్నట్టు జడ్పీ కనకమహాలక్ష్మి తెలిపారు. సోమవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. పట్టణంలోని బీఎస్ఎన్ఎల్ కార్యాలయం నుంచి బ్యాంక్ రోడ్‌లో వున్న 450 కెఎల్, 800 కెఎల్ జీఎల్ఎస్ఆర్ రిజర్వాయర్లకు 250 ఎంఎం పైపులైన్ ఇంటర్ కనెక్షన్ పనులు చేయాల్సి వుందన్నారు. ఈమేరకు ఆయా రిజర్వాయర్ల నుంచి నీటి సరఫరా జరిగే ఎగువపేట, బోయవీధి, గంటస్తంభం, తోటవీధి, అప్పికొండవీధి, గొల్లలపాలెం, కృష్ణాకాలనీ, బ్యాంక్‌కాలనీ పరిసర ప్రాంతాలకు కొళాయిల ద్వారా తాగునీటి సరఫరా నిలిపివేస్తున్నామని చెప్పారు. ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరాకు 9866046100 ఫోన్ నంబరును సంప్రతించాలని ఆమె సూచించారు.

రుషికొండ తీరంలో పేరుకుపోయిన వ్యర్థాలు



రుషికొండ బీచ్‌కు కొట్టుకువచ్చిన వ్యర్థాలు, వాడిపారవేసిన దుస్తులు

సాగర్‌నగర్, జూన్ 10 : రుషికొండ బీచ్ వ్యర్థాలతో కంపుకొడుతోంది. ఇటీవల తీరానికి భారీగా వ్యర్థాలు కొట్టుకురావడంతో బీచ్ డంపింగ్ యార్డును తలపిస్తోంది. బ్లూఫ్లాగ్ బీచ్‌కు ఎంపికైన రుషికొండలో ఈ తరహా వాతావరణం కనిపించడం ఆందోళన కలిగిస్తోంది.ఎక్కువగా వాడిపారవేసిన దుస్తులు, ప్లాస్టిక్ వ్యర్థాలు దర్శనమిస్తున్నాయి. జీవీఎంసీ, బ్లూ ఫ్లాగ్ విభాగాల అధికారులు స్పందించి బీచ్‌ను శుభ్రం చేయాలని సందర్శకులు కోరుతున్నారు.

ఘనంగా ముత్యాలమ్మ పండగ



అమ్మవారికి జలాభిషేకం కోసం కలశాలు తీసుకువస్తున్న మహిళలు

రామ్‌నగర్, జూన్ 10 : జీవీఎంసీ 28వ వార్డు దసపల్లా హిల్స్ ఊటగడ్డలో వెలసిన ముత్యాలమ్మ తల్లి పండగ సోమవారం ఘనంగా నిర్వహించారు. వేకువజామున అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించిన అనంతరం భక్తులకు దర్శనం కల్పించారు. మహిళలు 901 కళశాలతో అమ్మవారికి నీళ్ల అభిషేకం జరిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు కుమారుడు ప్రతాప్ రుద్ర, టీడీపీ వార్డు ఇన్‌చార్జి నక్కా కనకరాజు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

జేఈఈలో మంచి ర్యాంకు రాలేదని విద్యార్థి ఆత్మహత్య

ఎంవీపీ కాలనీ, జూన్ 10 : ఇటీవల విడుదలైన జేఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాల్లో మంచి ర్యాంకు రాలేదన్న కారణంతో ఓ విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు...సెక్టార్-1లో నివాసం ఉంటున్న శ్రీనివాసరావు కుమారుడు సుజిత్‌కుమార్ (17) ఇంటర్ పూర్తిచేశాడు.జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో మంచి ర్యాంకు సాధించి, త్రివేండ్రంలోని ఐఐఎస్‌టీలో చేరాలనుకున్నాడు. ఆశించిన ర్యాంకు రాకపోవడంతో మనస్తాపానికి గురై సోమవారం తన ఇంటి టెర్రస్ పైనుంచి కిందకు దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఎంవీపీ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఘనంగా బాలకృష్ణ జన్మదిన వేడుకలు

ఎంవీపీ కాలనీ, జూన్ 11 : తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు క్యాంపు కార్యాలయంలో ప్రముఖ సినీ నటుడు, హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే వెలగపూడి కేక్ కట్ చేశారు.17 వార్డు టీడీపీ ఇన్‌ఛార్జి కాళ్ల శంకర్, అధ్యక్షుడు ఉరుకూటి పైడిరాజు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



98వ వార్డులో జరిగిన వేడుకల్లో అభిమానులు

సింహాచలం : హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలు 98వ వార్డులో ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు. సింహాచలం ప్రధాన కూడలిలో వేదిక ఏర్పాటు చేసి కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. అలాగే అప్పన్న దర్శనానికి వచ్చిన భక్తులకు పులిహోర, మజ్జిగ పంపిణీ చేశారు. కార్యక్రమంలో టీడీపీ విశాఖ పార్లమెంటు ఐటీ విభాగం ప్రధానకార్యదర్శి పాశర్ల తరుణ్ ఆదిత్య, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి సతివాడ శంకరరావు, నాయకులు మజ్జి చంద్ర శ్రీనివాసరావు (బన్ని), బంటేబిల్లి రామకృష్ణ, మణిబాబు,పాల్గొన్నారు. అలాగే 98 వార్డు కార్పొరేటర్ నరసింహం సారధ్యంలో సింహగిరి తొలిపావంచా వద్ద అప్పన్నస్వామికి బాలయ్య ఆయురారోగ్యంతో ఉండాలని కోరుతూ పూజలు చేశారు. తరువాత బాలయ్య పేరుతో తయారు చేసిన ప్రత్యేక కేక్‌ను కట్ చేసి పంచారు. ఈ కార్యక్రమంలో వార్డు టీడీపీ అధ్యక్షుడు పంచదార్ల శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు సిరిపురపు సురేష్, టీఎన్‌టీయూసీ నేత శీరకృష్ణ, ఎన్ని భాస్కరరావు, సానబోయిన శ్రీనివాస్, పితాని మధు, పిళ్లా గురునాథ్, గుసిడి శంకరరావు, దాసరి పైడిరాజు, బంతి శ్రీనివాసరెడ్డి, పాల్గొన్నారు.

మద్దిలపాలెం : జీవీఎంసీ 22వ వార్డులో బాలకృష్ణ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే వెలగపూడి తనయుడు ప్రతాప్‌రుద్ర, టీడీపీ నాయకులు అక్కరమాని వెంకట్రావు, బొట్టా వెంకటరమణ, ఒమ్మి అప్పారావు కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.

భీమునిపట్నం : బీచ్‌రోడ్‌లో వున్న టీడీపీ కార్యాలయంలోనూ బాలకృష్ణ జన్మదిన వేడుకలు నిర్వహించారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు కేక్ కట్ చేసి, నాయకులకు,కార్యకర్తలకు స్వీట్లు పంచారు. కార్యక్రమంలో నాయకులు చురకల రమణ, కాసరపు నాగరాజు, మారోజు సంజీవకుమార్, గండిబోయిన పోలిరాజు, పుక్కళ్ల లక్ష్మీకుమారి, వియ్యపు పోతురాజు, పైడిపల్లి నరసింగరావు, కొక్కిరి అప్పన్న, ఆవాల సూరిబాబు, దౌలపల్లి హరీష్, పీతల వెంకటరావు, రాజు, కోండ్రు రామస్వామి, తదితరులు పాల్గొన్నారు.

ఆరిలోవ : ఆరిలోవలోని పలు వార్డుల్లోనూ బాలకృష్ణ జన్మదిన వేడుకలు జరిపారు. 13వ వార్డులో టీడీపీ వార్డు అధ్యక్షుడు పాత్రకొండి ధర్మారావు, కార్యదర్శి సురేష్, మహిళా విభాగం అధ్యక్షురాలు రమణి ఆధ్వర్యంలోనూ, 12వలో ఒమ్మి అప్పలరాజు, గాడి సత్యం ఆధ్వర్యంలో,11వ వార్డులో రాగతి అచ్యుతరావు, రాజారావు ఆధ్వర్యంలోనూ, 10వ వార్డులో కార్పొరేటర్ మద్దిల రామలక్ష్మీ రాజశేఖర్, గాడు అప్పలనాయుడు ఆధ్వర్యంలోనూ వేడుకలు జరిగాయి.



ఎంవీవీఎస్ మూర్తి స్మృతివనంలో నివాళి అర్పిస్తున్న ఎంపీ శ్రీభరత్

ఎంవీవీఎస్ మూర్తికి ఎంపీ శ్రీభరత్ నివాళి

ఎండాడ/సాగర్‌నగర్, జూన్ 10 : ఎండాడ - రుషికొండ డబుల్ రోడ్డులో ఉన్న ఎంవీవీఎస్ మూర్తి స్మృతివనంలో ఎంపీ శ్రీభరత్ సోమవారం నివాళులర్పించారు. స్వర్గీయ ఎంవీవీఎస్ మూర్తి గీతం విద్యా సంస్థలతో పాటు విశాఖ ఎంపీగా సేవలందించారు. ఆయన వారసత్వాన్ని కొనసాగిస్తూ ఎన్నికల్లో శ్రీభరత్ 5 లక్షలకు పైగా భారీ మెజారిటీతో ఎంపీగా గెలుపొందారు. ప్రమాణ స్వీకారం తరువాత విశాఖ వచ్చిన ఆయన తొలుత తన తాత సమాధి వద్ద నివాళులర్పించిన అనంతరం ఎంవీపీ కాలనీలోని పార్టీ కార్యాలయానికి వెళ్లారు. అక్కడ నాయకులు, కార్యకర్తలను కలిసి ధన్యవాదాలు తెలిపారు.

ప్రమాదకరంగా విద్యుత్ బోర్డు

పెదవాల్తేరు, జూన్ 10 : పెదవాల్తేరు రైతుబజారు ఆవరణలో విద్యుత్ బోర్డు ప్రమాదకరంగా ఉంది. బోర్డులోని వైర్లు బయటకు వేలాడుతున్నాయి. ఇక్కడ నిత్యం వందలాది మంది తిరుగాడుతుంటారు. ఈనేపథ్యంలో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని స్థానికులు భయపడుతున్నారు. ఈ విషయమై పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా.. ఎవరూ పట్టించుకోవడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు.



బయటకు కనిపిస్తున్న వైర్లు

కిసాన్ నిధుల విడుదలపై తొలి సంతకం హర్షనీయం

పెదవాల్తేరు, జూన్ 10 : ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తొలి సంతకం పీఎం కిసాన్ నిధుల విడుదలపై చేయడం హర్షనీయమని బీజేపీ రాష్ట్ర కిసాన్ మోర్చా బ్యాంకింగ్ సెల్ కన్వీనర్ కేవీ రమణ తెలిపారు. సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. మూడోసారి ప్రధానిగా మోదీ ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే మొదటి సంతకం పీఎం కిసాన్ నిధుల విడుదలపై చేయడం తమది రైతుల ప్రభుత్వమని నిరూపించారన్నారు. రైతుల ఖాతాల్లో త్వరలోనే రూ. రెండు వేల చొప్పున జమ కానున్నట్టు చెప్పారు.

కేంద్ర సహాయ మంత్రి శ్రీనివాసవర్మకు అభినందనలు

భీమునిపట్నం, జూన్ 10 : కేంద్ర సహాయ మంత్రిగా నియమితులైన నరసాపురం ఎంపీ భూపతిరాజు శ్రీనివాసవర్మకు భీమిలి నియోజకవర్గ బీజేపీ కన్వీనరు కంటుభుక్త రామానాయుడు అభినందనలు తెలిపారు. ప్రధాని మోదీ ప్రమాణ స్వీకారానికి రామానాయుడు శనివారం ఢిల్లీ వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన శ్రీనివాసవర్మను కలిసి అభినందనలు తెలిపారు.

వివాహిత ఆత్మహత్య



జ్యోతి మృతదేహం

కూర్మన్నపాలెం,జూన్ 10: మనస్తాపానికి గురైన ఓ వివాహిత ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన దువ్వాడ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకొంది.సీఐ ఎర్రంనాయుడు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. 87వ వార్డు పరిధి కణితి కాళింగుల వీధిలో వ్యాన్ డ్రైవరుగా పనిచేస్తున్న వియ్యపు బాలాజీ, జ్యోతి (26) దంపతులు గత కొన్నేళ్లుగా ఇక్కడ నివాసం ఉంటున్నారు. పెద్దల అంగీకారంతో వీరిద్దరూ 2021లో ప్రేమ వివాహం చేసుకున్నారు. వీరికొక కుమార్తె ఉంది. కాగా సోమవారం ఉదయం బాలాజీ తన తండ్రికి క్యారేజీ తీసుకువెళ్లాలని, త్వరగా వంట చేయమని భార్యకు చెప్పాడు. దీంతో ఆమె పనులన్నీ నేనే చేయాలా, ఆ చాకిరి నేను చేయలేకపోతున్నానంటూ విసుక్కుంటూ బెడ్ రూమ్‌లోకి వెళ్లి గడియ పెట్టుకుంది. దీంతో బాలాజీ తలుపు తెరవాలంటూ గట్టిగా కేకలు వేయడంతో చుట్టుపక్కల వాళ్లు అక్కడకు చేరుకున్నారు. వాళ్లు బలవంతంగా తలుపును విరగ్గొట్టి లోపలకు వెళ్లేసరికి ఫ్యాన్‌కు ఉరి వేసుకుని జ్యోతి కనిపించింది. తక్షణమే ఆమెను కిందకు దించి ఓ ప్రైవేటు ఆస్పత్రికి, అక్కడి నుంచి అగనంపూడి ప్రభుత్వాస్పత్రికి తరలించగా.. అప్పటికే మృతి చెందినట్టు వైద్యులు నిర్ధారించారు. జ్యోతి తల్లి అరుణ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం



విశాఖపట్నం, జూన్ 10 : రైల్వే స్టేషన్‌లోని మూడో నంబరు ప్లాట్‌ఫామ్‌పై అనారోగ్యంతో పడివున్న గుర్తు తెలియని వ్యక్తిని రైల్వే పోలీసులు సోమవారం గుర్తించి 108 వాహనం ద్వారా కేజీహెచ్‌కు పోలీసులు తరలించారు. ఆయన చికిత్స పొందుతూ సాయంత్రం మృతి చెందినట్టు పోలీసులు తెలిపారు. మృతుని వయస్సు 60 నుంచి 65 ఏళ్ల ఉంటాయని, సిమెంట్ కలర్ టీ షర్టు, బ్లాక్ కలర్ ప్యాంట్ ధరించి ఉన్నాడు. ఆయన వివరాలు తెలిసినవారు జీఆర్పీ ఎస్‌హెచ్‌వో ధనుంజయనాయుడు ఫోన్ 94406 27547, ఎస్ఐ శ్రీనివాస్ ఫోన్ :98664 13487లలో సంప్రతించాలన్నారు.

కూటమికి 62.98, వైసీపీకి 29.96 శాతం ఓట్లు

భీమునిపట్నం, జూన్ 10 : భీమిలి అసెంబ్లీ సిగ్మెంట్‌లో కూటమి అభ్యర్థి గంటా శ్రీనివాసరావుకు 62.98 శాతం ఓట్లు పోలవ్వగా, వైసీపీ అభ్యర్థి ముత్తంశెట్టి శ్రీనివాసరావుకు కేవలం 29.96 శాతం ఓట్లు పోలయ్యాయి. నియోజకవర్గంలో మొత్తం ఓటర్లు 3,63,013 కాగా, 2,75,745 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. దీంతో 75.96 శాతం ఓటింగ్ జరిగింది. అందులో గంటాకు అత్యధికంగా 1,73,467 ఓట్లు, ముత్తంశెట్టి శ్రీనివాసరావుకు 82,732 ఓట్లు లభించాయి. ఎన్నికల్లో గంటా 90,735 ఓట్ల ఆధిక్యత పొందారు. అలాగే 4053 పోస్టల్ బ్యాలెట్లలో గంటాకు 2763 ఓట్లు, ముత్తంశెట్టికి 1097 ఓట్లు పోలవగా, గంటాకు 1,666 ఆధిఖ్యత లభించింది. దీంతో మొత్తం పోలైన 2,79,798 ఓట్లకు గంటాకు 1,76,230 ఓట్లు లభించగా, అవంతి శ్రీనివాసరావుకు 83,829 ఓట్లు వచ్చాయి. మొత్తంగా గంటా శ్రీనివాసరావుకు 92,401 ఓట్ల మెజారిటీ లభించింది. పోటీలో మొత్తం 15 మంది అభ్యర్థులు వుండగా, మిగిలిన 13 మందికి 17,983 ఓట్లు లభించాయి. ముత్తంశెట్టి శ్రీనివాసరావుకు 29.96 శాతం ఓట్లు పోలయ్యాయి. పోస్టల్ బ్యాలెట్‌లో 6.42 శాతం ఓట్లు రావడంతో మొత్తం 36.38 శాతం ఓట్లు మాత్రమే ఆయనకు లభించాయి. కూటమి అభ్యర్థి గంటాకు మొత్తంగా 62.98 శాతం ఓట్లతో విజయం సాధించారు. మండలాల వారీగా గంటాకు, అవంతికి వచ్చిన ఓట్లు ఇలా ఉన్నాయి.

మండలం/ జీవీఎంసీ వార్డు	పోలైన ఓట్లు	గంటా	ముత్తంశెట్టి	మెజారిటీ కూటమి	శాతం
పద్మనాభం	36,561	20,937	12,586	8351	57.27
ఆనందపురం	45,325	26,638	15,415	11,223	58.77
భీమిలి రూరల్	31,408	19,192	10,298	8,894	61.11
1వ వార్డు	11,450	7,294	3,380	3,914	63.70
2వ వార్డు	12,906	8,559	3,609	4,950	66.32
3వ వార్డు	10,387	7,254	2,540	4,714	69.84
4వ వార్డు	14,304	9,507	3,796	5,711	66.46
5వ వార్డు	23,689	14,341	7,606	6,735	60.54
6వ వార్డు	27,439	17,667	7,477	10,190	64.39
7వ వార్డు	23,548	15,344	6,628	8,716	65.16
8వ వార్డు	15,842	11,074	3,861	7,213	69.90
14వ వార్డు	700	501	130	371	71.57
15వ వార్డు	2,358	1,638	546	1,092	69.47
45వ వార్డు	3,962	2,596	1,055	1,541	65.52
89వ వార్డు	5,596	4,028	1,198	2,830	71.98
98వ వార్డు	10,270	6,897	2,607	4,290	67.16
మొత్తం	2,75,745	1,73,467	83,732	90,735	62.91